VISALAANDHRA Phone 3301 ఉదయం Regd No; H 203

విశాలాంధ్ర

702784

సంపుటి 18, సంచిక 103] విజయవాడ 11—7—1968 గురువారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు: ఆదివారం సంచి 16 పైసలు

	ఏజంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 58-00
6 నెలలకు	రు. 22-00	....	రు. 29-00
3 నెలలకు	రు. 11-25	....	రు. 14-50
నెలకు	రు. 3-75	....	రు. [illegible]

ఎక్స్‌ప్రెస్ రైళ్లతోసహా 30 పాసెంజరు రైళ్ళ రద్దు

ఫైర్‌మన్ల సమ్మె కారణంగా

విజయవాడ జూలై. 11

విజయవాడ రైల్వే డివిజన్‌లో జరుగుతున్న ఫైర్‌మెన్ సమ్మెలో మార్పు ఏమీలేదని సమ్మె పరిణామంగా ఎక్స్‌ప్రెస్ బళ్ళతోసహా 30 పాసెంజరు రైళ్ళ నిన్న పూర్తిగా గాని, కొంతసేపటికాని రద్దు చేయవలసివచ్చిందని డివిజనల్ కమ్యూనికేషన్ సూపరింటెండెంటు నేడు తెలియజేశారు.

స్పెషల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ నంబియార్ సస్పెన్షన్

ఆయనపైగల ఆరోపణలకు సాక్ష్యాధారాలున్నట్లు గూఢచారిశాఖ దర్యాప్తులో నిర్ధారణ

డైనేజిసెస్ బిల్లుకు శాసనసభ ఆమోదం

ప్రతిపక్షాల సహేతుక సవరణలకు అధికారపక్షం తిరస్కారం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జూలై 10

కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలలో 6 సంవత్సరాలపాటు డ్రైనేజిసెస్‌ను విధించే డ్రైనేజిసెస్ బిల్లును నేడు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఆమోదించింది.

5 ఎకరాలలోపు కాకపోయినా కనీసం 2 ఎకరాలలోపు నన్నకాలు రైతులనుకూడా ఈ సెస్‌భారంనుండి మినహాయించాలన్న ప్రతిపక్షాల సహేతుక సవరణలను అధికార పక్షం తిరస్కరించింది.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యాతులు పూల సుబ్బయ్య, సి హెచ్ రాజేశ్వరరావు ఉండవల్లి నారాయణమూర్తి, సి హెచ్. ప్రభాకరచౌదరి 5 ఎకరాలలోపు రైతాంగాన్ని ఈభారం నుండి మినహాయించాలని సవరణ ప్రతిపాదించారు. సవరణకు అనుకూలంగా కమ్యూనిస్టు, మార్క్సిస్టు, డెమ్క్రాటిక్ వ్రంట్ సభ్యులు తదితరులు ఓటు చేశారు.

అయితే పి. డి. ఎఫ్. మాత్రం ప్రభుత్వానికి మద్దతుగా ఓటు చేసింది.

5 ఎకరాలు గల రైతాంగాన్ని సెస్సు నుండి మినహాయించని పక్షంలో కనీసం 2 ఎకరాల రైతాంగాన్ని అయినా మినహాయించాలన్న ప్రతిపాదనను కూడా తిరస్కరించారు. తుదకు లంకభూములపై నైనా ఈ భారం మినహాయించాలన్న శ్రీ సత్యనారాయణరాజు (మార్క్సిస్టు) గావించిన సవరణ కూడా తిరస్కరింపబడింది.

సెస్సుకు బదులుగా ఆ కార్యక్రమం నిర్వహణకుగాను రుణాలు సేకరించాలన్న మరో ప్రతిపక్ష సవరణను కూడా సభ నిరాకరించింది.

6 లక్షల ఎకరాల ప్రాంతానికి మాత్రమే మురికినీటి తాకిడి ఉన్నప్పటికీ, 22 లక్షల ఎకరాలపై సెస్సు విధిస్తున్నారని దీనికి మాదుగా మురికినీటివల్ల నష్టానికి గురౌతున్న ప్రాంతంపైనే సెస్ విధించాలని శ్రీయాతులు పూల సుబ్బయ్య, కె. గోవిందరావు (కమ్యూనిస్టు) ప్రతిపాదించిన మరో సవరణకూడా తిరస్కరింపబడింది.

వివిధ కాలువలు, వాటిలోని వెడల్పులకు ప్రతిపాదించబడిన ప్రతిపక్ష సవరణలుకూడా వీగిపోయాయి.

ఈ సెస్సు పై నిర్వహణకు నియమించే బోర్డు 12మందిసభ్యులకు తక్కువగాకుండాను 20 మందికి ఎక్కువ కాకుండాను ఉండాలన్న ఇరిగేషన్ మంత్రి శ్రీ నీదా రెడ్డి సవరణను సభ ఆమోదించింది.

విన్నా, నేడు జరిగిన చర్చకు మంత్రి శ్రీ నీదా రెడ్డి సమాధానం చెప్పుతూ నేడు సంవత్సరాల లోపు ముడుగు పీటి వాడుదల నివారణ కార్యక్రమం పూర్తి కాగలదన్నారు. దీని నివారణకు నెలలోపు బోర్డులలో ఆయా ప్రాంతాల శాసన సభ్యులకు అవకాశం యివ్వబడుతుందని చెప్పాడు.

కెంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి నిధులను సంపాదించుటలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనదన్న విమర్శలను ప్రస్తావిస్తూ కేంద్రంపైనే ఆధారపడి ఈ పథకాన్ని పూర్తి చేయదలచితే నాడుగ సంవత్సరాలలో అవకాశం లేదని శ్రీ నీదా రెడ్డి చెప్పారు. ఇకనైనా ప్రణాళికలో అరోపిస్తామని ఎంతవ్యవధి పడుతుందో అర్థం చేసుకోవచ్చునన్నాడు.

రాష్ట్ర ప్రభుత్వమే దానిని భరించాలంటే దనం లేదని 4 వ పనివత్సర ప్రణాళికలో ఇందుకు 5 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించ బడినవని అన్నాడు.

మిశ్రా కమిటి నివేదిక మనకు ఒక ప్రతిపాదనే కాని, అది సూచించిన పనుల మేరకే పరిమితం కానవి చిన్న చిన్న పథకాలను సైతం చేపడుతామని చెప్పాడు.

శ్రీ ఉండవల్లి తీవ్ర విమర్శ

చర్చల వివరాలు

హైదరాబాదు, జూలై 10

"మురికినీటి ప్రమాదం పట్ల అనేక సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేసినందువల్లనే ప్రస్తుత పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు మొదలు పెట్టినవని పూర్తిచేయమన్నా, లేదా క్రొత్త పనిని చేపట్టమన్నా మన్నులు విధించే స్థితికి ఈ ప్రభుత్వం దిగజారిందని" నేటి శాసన సభలో డ్రయినేజి సెస్సు బిల్లుపై తిరిగి ప్రారంభమైన చర్చలో వాల్గొంటూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి విమర్శించాడు.

గోదావరి ప్రాంతంలో భూమి సన్నం ఎకరానికి రు.30 నుండి రు.42 వరకుఉన్నది ఇదిగాక బ్యారేజి నిర్మాణానికిగాను ఎకరానికి రు. 60 పెరిగిందనీ, తరిగి ఈ డ్రెయినేజి సెస్సు విధిస్తూ రైతాంగంపై విపరీతమైన భారము మోపుతున్నారని అన్నాడు.

రామచంద్రపురం, కాకినాడ తాలూకాలలో సరాసరిగా ఈ సెస్సు విధింపబడాలనీ, ఈ ప్రాంతంలో కేవలం ఒక పంట పండే భూములు, కొన్ని చోట్ల ఇరిగేషన్ పై ఆధారపడే భూములు. ఇవ్వాళ ఎక్కువైతే పంట చేతికొచ్చే భూములు పున్నవని ఆయన విమర్శించాడు.

సెస్సు వసూలుకయ్యే ఖర్చులను మినహాయించుకుంటామని చెప్పడం అసమంజసమని వాదిస్తున్నదనీ గతంలో చెడుకు పై సెస్సు విధించి అది దాదాపు అంతా ప్రభుత్వానికి జమ కట్టబడుతున్నదనీ, కొద్ది భాగం మాత్రమే

(మిగతా 2వ పేజీలో)

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్స్ ప్రహ్లాదసింగ్, నారాయణస్వామిలు కూడా తొలగింపు

హైదరాబాద్, జూలై 10

అవినీతి, అక్రమ పద్ధతులకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలకు ప్రాథమిక సాక్ష్యాధారాలున్నట్లు, కేంద్ర అపరాధ పరిశోధక శాఖ జరిపిన దర్యాప్తులో నిజమని కావటంతో, స్పెషల్ ఐ. జి. పి. శ్రీ నంబియార్‌తోసహా ముగురు పోలీస్ ఉన్నతాధికారుల్ని రాష్ట్రప్రభుత్వం సస్పెండు చేసింది

ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐ. జి. పి.) పదవినుంచి తప్పించబడి ప్రస్తుతం ప్రత్యేక ఐ. జి. పి. గా వుండున్న శ్రీ ఎ. కె. కె నంబియార్, వరంగల్ రేంజి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ నారాయణస్వామి, నల్గొండ రేంజి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రహ్లాదసింగ్‌లు రాష్ట్ర ప్రభుత్వం చే సస్పెండు చేయబడినవారిలో వున్నారు.

ఇటీవల వరకు కేంద్ర గూఢచారిశాఖ జాయింట్ డైరెక్టరుగా వున్న శ్రీ ఎ. అయ్యరాం, అడిషనల్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా నియమింపబడినారు.

ప్రస్తుతం ఐ. జి. పి. శ్రీ శివశంకర్ లాల్ అక్టోబరులో పదవీవిరమణ చేయగానే శ్రీ నంబియార్ ఆయన స్థానంలోకి వస్తారు.

రాష్ట్రపతితో నాజుం భేటి

మాస్కో, జూలై 10

ప్రస్తుతం మాస్కోలో వున్న ఈజిప్టు అధ్యక్షుడు నాజర్, భారతరాష్ట్రపతి శ్రీ జాకీర్ హుసేన్‌ను కలుసుకొని సంభాషణ జరిపారు. చర్చల వివరాలు యింకా తెలియరాలేదు.

అదివారం మాస్కో కిలార్లలో విశ్రాంతి తీసుకున్న నాజర్, ఈరోజే తిరిగి సోవియట్ నాయకుల్ని కలుసుకొనటానికి క్రెమ్లిన్ వచ్చాడు.

రేపు నాజర్ యుగోస్లావియా వెళ్ళాడు.

గత శనివారంతోనే నాజర్ సోవియట్ పర్యటన కార్యక్రమం పూర్తి కావలసింది. ఇజ్రాయిల్‌కు అమెరికా కొత్తగా అయిదాలు యివ్వటంతో ఆయన సోవియట్ నాయకులతో మరి చర్చల కార్యక్రమాన్ని పొడిగించుకున్నాడు.

నాజర్‌తోపాటు మాస్కోలోవున్న ఈజిప్టు విదేశాంగ మంత్రి మహ్మద్ రియాద్, తూర్పు సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికోను కలుసుకున్నారు.

ఫ్రాన్స్ నూతన ప్రధానిగా మర్విల్లీ

పారిస్, జూలై 9

ఫ్రెంచి ప్రభుత్వ నూతన ప్రధానిగా మర్విల్లీని నియమించాలని అధ్యక్షుడిగోర్ నిర్ణయించినట్లు ప్రధాని పాంపిడో తూర్పు పత్రికల వారికి చెప్పారు.

ప్రస్తుత మంత్రివర్గంలో మర్విల్లీ ఆర్థిక శాఖ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి

కొనసాగింపుకు శ్రీ జి. ఎన్. సింగ్ నిర్ణయం

భోపాల్, జూలై 10

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్‌సింగ్ ఎట్టకేలకు తన పదవిలో ఉండవలెనే నిశ్చయించారు.

ఎకరంవారితో మాట్లాడుతూ శ్రీ సింగ్ పైవివరాలను చెప్పారు. రాష్ట్ర ఎస్ ఎస్ పి. అధ్యక్షుడు, విధాయక్‌దళ్ సమన్వయ కమిటి సభ్యుడు శ్రీ జగదీష్ తోషి శ్రీ సింగ్‌తో మూడవసారి సమావేశం జరిపిన అనంతరం శ్రీ సింగ్ ఈ ప్రకటన గావించారు.

'ఫ్రాన్స్ సంక్షోభం, హైదరాబాదు మార్క్సిస్టు ఎడ్యుకేషనల్ సొసైటి నేటి కార్యక్రమం

హైదరాబాదు, జూలై 10

హైదరాబాదు మార్క్సిస్టు ఎడ్యుకేషనల్ సొసైటి ఆధ్వర్యాన రేపు సాయంత్రం శ్రీ గుండ్లకు స్థానిక వై. ఎం. సి. ఎ. నారాయణ గూడాలో 'ఫ్రాన్స్ సంక్షోభం' అన్న విషయమై ఉపన్యాసం ఇవ్వబడుతుంది.

ఉపన్యాసకులు: డా॥ ఎస్. బోగ్లే శ్రీ కె. ఎల్. మహేంద్ర.

ఉత్సాహంవున్నవారు హాజరుకావలసిందిగా నిర్వాహకులు కోరుతున్నారు.

'దేశ భద్రతకు హానికలిగించే ఏ చర్యకైనా మేము వ్యతిరేకం'

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు ప్రకటన

తురిపెమ్, జూలై 10

దేశభద్రతకు హానికలిగించే ఏ చర్యనైనా భారత్ కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకిస్తుందని ప్రధాన కార్యదర్శి దండరాజేశ్వరరావు నేడిక్కడ ప్రకటించారు.

పాకిస్థాన్‌కు సోవియట్ ఆయుధాలను సరఫరా చేస్తుందని వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఆయన, ఒకవేళ ఇది నిజమైతే ఈ విషయాన్ని పార్టీ కేంద్ర కార్యవర్గం చర్చిస్తుందని అన్నాడు.

భారతదేశ భద్రతకు భంగం లేనిదనూ దేశం బలోపేతంగా వుండాలని కమ్యూనిస్టు పార్టీ కోరుతున్నదని ఆయన అన్నాడు.

"దేశభద్రతకు హాని కలిగించే ఏచర్యనైనా మేము వ్యతిరేకం" అని ఆయన అన్నాడు.

పాకిస్తాన్‌కు సోవియట్ ఆయుధాలు?

ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 10

పాకిస్థాన్‌కు సోవియట్ యూనియన్ 'పూర్తి ఆయుధ సరఫరా' చేస్తుందని అనుకోవటం 'తప్పు' అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ అన్నారు.

అయితే కొన్ని రకాల "చిన్న ఆయుధాలను" పాకిస్థాన్‌కు ఇవ్వదలచుకున్నట్లు సోవియట్ 'సూచనలు' చేసిందని ఆమె అన్నారు.

అస్సాం, పశ్చిమ బెంగాల్‌లో పర్యటించి ఆమె నేడిక్కడకు తిరిగి వచ్చారు.

పాకిస్థాన్‌కు 'చిన్న ఆయుధాలను' మాత్రమే ఇస్తున్నట్లు సోవియట్ భారతదేశానికి 'సూచించిందనే' ఆమె అన్నారు.

పెద్ద మొత్తాలలో ఆయుధాలను ఇవ్వవలసిందిగా పాకిస్థాన్ చేసిన విజ్ఞప్తిని సోవియట్ "పూర్తిగా అంగీకరించ లేదని" ఆమె అన్నారు.

పాకిస్థాన్‌కు తాను ఇవ్వనున్న ఆయుధాల పట్టికను దేనికి సోవియట్ భారత్‌కు ఇవ్వలేదని ఆమె అన్నారు.

ప్రస్తుతం సోవియట్ పర్యటనలో వున్న రాష్ట్రపతికి ఈ విషయాన్ని సోవియట్ నాయకులతో చర్చించారా అని అడిగిన ప్రశ్నకు అలాంటి ఒక వార్తను పత్రికలో చూచినట్లు ఆమె వెల్లడించారు.

12 వ తఫా శాంతి చర్చలు

అమెరికా, ఉ॥ వియత్నామ్ ప్రతినిధుల మధ్య

పారిస్, జూలై 10

వియత్నాం సమస్యపై అమెరికా, ఉత్తర వియత్నాం ప్రతినిధుల నేడిక్కడ 12వ తఫా సమావేశమై శాంతి సంభాషణలు జరిపారు

ఉథాంట్ వ్యాఖ్య

జెనీవా, జూలై 10

వియత్నాం సమస్యను అమెరికా, ఉత్తర వియత్నాం ఈ రెండు పక్షాలే పరిష్కరించవలసి వుంటుందని ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ అన్నారు.

ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ పారిస్‌లో జరుగుతున్న శాంతి సంభాషణలలో ఈ రెండు పక్షాలేగాక 'మిగతావారు' కూడా పాల్గొనవలసిన సమయం వస్తుందని అన్నాడు.

ఇంతవరకు సమస్య ఏమీ పరిష్కరించబడలేదనీ, అయితే రెండు పక్షాలూ చర్చలకు కూర్చోవటమే సానుకూలమైన కార్యమని ఆయన అన్నారు.

అగ్రరాజ్యాలు ఒక సమన్వయ కృషి జరపటం వల్లనే వియత్నామ్‌లో శాంతి సాధించబడగలదని ఆయన అన్నారు.

"రెవెన్యూ ఉద్యోగులను తన్నాలన్న తిమ్మారెడ్డి"

హైదరాబాద్, జూలై 10

'రెవెన్యూ ఉద్యోగులను తన్నాలని' రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి ఇటీవల రైతులకు బహిరంగంగా చెప్పినట్లు నేడు రాష్ట్రశాసనసభలో డెమ్క్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ రత్న సభాపతి వెల్లడించారు.

హరిజనులను, పత్రికలవారిని తన్నాలిం దేనని శ్రీ తిమ్మారెడ్డి ప్రకటన చేసినట్లు పత్రికలలో వచ్చిన వార్తలకై పెద్దగొడవ జరగడం వాస్తవమని విదితమే.

ముందుగా రిమాండ్ నోటీసులు ఇవ్వకుండానే ఇండ్లలోకి జొరబడుతూ వస్తువులు ఇష్టపడేటంతలాంటివి కొంత దర్యాప్తు పూనుకున్న రెవెన్యూ అధికారుల నిరంతర ప్రయత్నానికి సంబంధించిన ఒకసావధాన తీర్మానంపై మాట్లాడుతూ శ్రీ రత్న సభాపతి పరిస్థితులు ఎంత క్లిష్టంగా వున్నయో వివరించటానికి రాష్ట్ర వ్యవసాయ మంత్రి ఎకరువు ఉదహరించాడు.

రెవెన్యూ అధికారులు నిరంతరంగా ప్రవర్తన చూస్తూ మనం వున్నది మధ్య యుగంలోనా అని ప్రశ్నించాడు.

దానిపై ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి. ఎ. కె. రావు వ్యాఖ్యానిస్తూ "మధ్య యుగంలో కాదు. తిమ్మారెడ్డి యుగంలో వున్నామన్నారు."

తిమ్మారెడ్డిగార్కు రాష్ట్ర మంతటా అసలు జరుగుతున్నదని అన్నారు.

నేడే బీహార్ ఎన్. జి. ఓ. ల సమ్మె

పాట్నా, జూలై 10

బీహారులో ఎన్. జి. ఓ. ల సమ్మె సాధనకై జూలై 11 నుండి సమ్మె చేయాలని బీహార్ రాష్ట్ర ఎన్. జి. ఓ. సమాఖ్య నేడు ఏకగ్రీవంగా తీర్మానించింది.

భాస్కరరావుపేట అగ్నిబాధితులకు రు 22,900 లు

శాసనసభలో రెవెన్యూమంత్రి వెల్లడి

హైదరాబాదు, జూలై 8

విజయవాడ భాస్కరరావు పేటలో గత నెల 10న జరిగిన అగ్ని ప్రమాదంలో ఇండ్లు కోల్పోయినవారి కుటుంబానికి 50 చొప్పున రు 22,900 ఇవ్వటం జరిగిందని నేడు రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జి. కేశవ్య సావధాన తీర్మానానికి జవాబిస్తూ రెవెన్యూమంత్రి శ్రీ వి. వి. రాజు వెల్లడించాడు.

ఈ అగ్నిప్రమాదంలో మొత్తం 463 గుడిసెలు కాలిపోయాయి. మొత్తం రు. 2,25670 అస్తినష్టం జరిగిందనీ మంత్రి అన్నాడు.

తన తీర్మానంపై మాట్లాడుతూ శ్రీ కేశవ్య అగ్నిప్రమాద యాంత్రాలను విధిగా ఉండాలనీ, ఇంటికి ఇంటికి మధ్య ఎక్కువ జాగా ఉండేలా ఇండ్లు నిర్మించుకోవటానికి వేరే స్థలాల్ని చూపించాలనీ కోరాడు.

మరొక రెండు సావధాన తీర్మానాలకు జవాబిస్తూ శ్రీ రాజు గత నెల జూన్ 21 న అమలాపురం తాలూకా గూడాల గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో 10 ఇండ్లు కాలిపోయి, ఒక వృద్ధ స్త్రీ దగ్ధమైందనీ అగ్నిబాధితులకు ఒక్కొక్కరికి రు. 50 లు ఇవ్వబడ్డాయనీ, రెండవ తాలూకా కోరుమామిడి గ్రామంలో గత నెల 15 న జరిగిన అగ్ని ప్రమాదంలో 5 ఇండ్లు కాలిపోయి, రు 24 వేల అస్తినష్టం జరిగిందనీ బాధితులకు ఒక్కొక్కరికి రు. 60 లు ఇవ్వబడ్డాయని వెల్లడించాడు.

తూర్పు గోదావరిజిల్లాలో కరువు పనులకు రు 33,63,000 లు

తూర్పుగోదావరి జిల్లాలో కరువు పనుల కోసం రు 33,63,000 లు కేటాయించబడినట్లు శ్రీ ఎమ్. వీరభద్రరావు తదితరులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి శ్రీ రాజు జవాబు చెప్పాడు.

మైసూర్ రాకడకోసం ఆడవుల్లో దొరికిన "విజయలక్ష్మి" అనే ఏనుగు తిరుపతి చేరుకుంటుంది.

మావో అనుకూల, వ్యతిరేక వర్గాలమధ్య సాయుధ పోరాటం

వియత్నాంపై సరఫరాలు ఆగిపోతున్నాయని ప్రధాని చౌ-ఎన్-లై ఒప్పుకోలు

హాంకాంగ్, జూలై 9

చైనాలో రెండువర్గాలమధ్య జరుగుతున్న సాయుధ పోరాటం మూలంగా ఉత్తర వియత్నాంకు పంపే సరఫరాలకు అంతరాయం కలుగుతున్నదని చైనా ప్రధాని చౌ ఎన్ లై ఇటీవల చెప్పినట్లు ఒక రెడ్‌గార్డ్ ప్రచురణలో పేర్కొనబడింది.

రెడ్‌ఫ్లాగ్ బులెటిన్ అనే ఆ ప్రచురణ కాంటన్ నుండి ఇక్కడికి చేరింది. పెకింగ్‌లోని రైల్వే తదితర రవాణా కార్మికుల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ చౌ.ఎన్‌లై పై విధంగా చెప్పినట్లు ఆ సమాచారం తెలిపింది.

నైరుతి చైనాలో వీయుచోవాన్, మధ్య చైనాలోని చేంగ్‌చా, ఉత్తరభాగంలోని పీషేయాంగ్‌లలో మూడురైల్వే ప్రాంతాలలో జరుగుతున్న పోరాటాలమూలంగా ఉత్తర వియత్నాంకు వెళ్ళాల్సిన సరకులు నిలిచిపోయాయని ఆయన అన్నారు.

ఉత్తరవియత్నాం పరిహద్దులలోని లీయుచి ప్రాంతంలో పోరాటం అతిదీర్ఘమైనదని ఆయన అన్నారు.

పెకింగ్‌లోని కేంద్ర అధికారులు ఒక అంగీకారాన్ని రూపొందించి సన్నపటికి ఆప్రాంతంలో అది అమలుపరచటం సాధ్యంగావటంలేదని చౌ-ఎన్ లై అన్నారు.

అక్కడ రెండు ప్రాంతీయ వర్గాలవారు రెండు రైల్వేగూడ్సుపై ప్రభావం ఏర్పరచుకొని ఉండటంచేత ప్రధానంగా రాజీ సాధ్యపడటంలేదని సాయుధ పోరాటం అంతమవటంలేదని ఆయన అన్నారు.

తత్ఫలితంగా జెక్‌బ్యాన్, కీచా, యూనాన్ నుండి తెచ్చిన సరకులు ఆ ప్రాంతంలో నిలువ ఉండిపోతున్నాయనీ వియత్నాంకు గాని సరకులు రవాణా గావించబడటం లేదని ఆయన చెప్పారు.

శాసన సభ ..... విశేషాలు

హైదరాబాదు, జూలై 9

రాష్ట్ర శాసనసభ నేటి సమావేశంలో వివిధ సభ్యులు వినిపిన వివరాలు:

మాలేవెంకటనారాయణ: "జట్టువున్నమ్మ ఏ కొప్పు అయినా పెడుతుంది. (ప్రభుత్వం వద్ద ధనం లేకనే ఈ డ్రైయినేజి సెస్సు విధిస్తున్నది".

డి. వెంకటేశ్వర్లు: "అందుకే విగ్గులు పెట్టుకోమంటున్నాము" (ధనాలు పేరకింద మని సూచిస్తున్నాము).

మాలే వెంకటనారాయణ: "సలహాలు వుచితము అని మా వూళ్లో ఒక బోర్డు వున్నది."

* * *

గొతులప్పన్న: "పేదలను ఉద్ధరించేందుకే వున్నామని చెప్పుకునే ప్రభుత్వం తుదకు 2 ఎకరాలలోపు రైతాంగాన్నైనా సెస్సునుండి మినహాయించాలి."

స్పీకరు "అప్పన్నగారూ మీరు మంచి సలహాలే ఇస్తున్నారు. వాళ్ళ పనులు (ప్రభుత్వం) వాళ్ళు చేసుకు పోతున్నారు."

అప్పన్న: సెస్సుకాపోతే తప్పు మీదవుతుందండీ"

స్పీకర్: "చెప్పటమే మీ బాధ్యత వినక పోవటం వాళ్ళ (ప్రభుత్వ) అలవాటు."

ఫెర్‌మెన్ పట్ల సంఘీభావం

విజయవాడ రైల్వే డ్రైవర్లచే

విజయవాడ, జూలై 10

దక్షిణ మధ్య రైల్వే విజయవాడలోని రైల్వే డ్రైవర్లు (స్టీం డీసెల్ ఇంజన్లను నెంపిన డ్రైవర్లు) నిన్న యిక్కడ సమావేశమై ఫైర్‌మెన్ అందరూ ఐక్యంగా జరుపుతున్న పోరాటానికి అభినందనలు తెలియజేశారు.

పెడ్డబాలను బాంబ్‌బాయ్‌లను, నంబర్ బాళ్ళను ఫైర్‌మెన్‌గా ఎంపికున్నందుకు, రైల్వే వసతిగృహాలనుఖాళీ చేయవలసిందిగా ఫైర్‌మెన్‌లపై ఒత్తిడి చేస్తున్నందుకు అతీర్మానం అధికారుల దర్శనను ఖండించింది.

వెంటనే ఫైర్‌మెన్‌లో ఒప్పందం చేసుకోవాలనీ, లేకపోతే ఆందోళనకారి డ్రైవర్లుకూడా వాల్గొంటారనీ హెచ్చరించింది.

సమావేశానికి శ్రీ డి. వీరరాజు అధ్యక్షత వహించాడు.

సమ్మె చేస్తున్న ఫైర్‌మెన్‌పై రైల్వే అధికారులు నిర్బంధ చర్యలు అమలు జరుపుతున్నారని విజయవాడ ఫైర్‌మెన్ కౌన్సిల్ నేడిక్కడ చేసిన ఒక ప్రకటనలో తెలియజేసింది. అధికారులు రెచ్చగొడుతున్నప్పటికీ సమ్మె శాంతియుతంగానే జరుగుతుందని తెలియజేశారు.

రైల్వే వసతి గృహాల్లో వున్న ఫైర్‌మెన్ కుటుంబాల వారిని ఖాళీ చెయ్యవలసిందిగా అధికారులు వేధిస్తున్నారని తెలియజేశారు.

ప్రభుత్వోద్యోగులు తమ విధులను నిర్వర్తించకుండా వారిని దాడిచేస్తున్నందుకు ముషీరాబాద్ పోలీసులు ఒక నూనె మిల్లు యజమానిని, మరో ఇద్దర్ని అరెస్టు చేశారు.



తప్పక చూడండి
జనరంజని ఫిలింస్ వారి
వల్లని నేడు
దర్శకత్వం తాతినేని రామారావు
సంగీతం టి. చలపతిరావు
రాయల్ థియేటర్

సోవియట్ ప్రధానితో రాష్ట్రపతి చర్చలు

భారత్ - సోవియట్ సంబంధాల గురించి

మాస్కో, జూలై 10

సోవియట్ ప్రధాని కొసిగిన్‌తో నిన్న భారత రాష్ట్రపతి శ్రీ జాకిర్ హుస్సేన్ 50 నిముషాలపాటు క్రెమ్లిన్‌లో సంభాషణలు జరిపారు. ఈ చర్చలు శాంతికరంగా జరిగాయి. చర్చల వివరాలు వెంటనే తెలియలేదు. కాని, భారత్ - సోవియట్ సంబంధాలు, అంతర్జాతీయ సమస్యల గురించి, వియత్నాం సమస్య గురించి చర్చించినట్లు తెలుస్తోంది.

ఆ తర్వాత సోవియట్ నాయకులతో సమిష్టిగా శ్రీ హుస్సేన్ చర్చలు జరిపారు. ఆ చర్చలలో కొసిగిన్‌తో, అధ్యక్షుడు పోడ్గోర్నీ, విదేశాంగమంత్రి గ్రోమికో, విదేశీ వాణిజ్యమంత్రి పట్టోలిచెవ్‌లు, భారత దేశం తరపున డా॥జాకిర్‌హుస్సేన్‌తో పాటు మాస్కోలో నిధారత రాయబారి శ్రీ కేవల్ సింగ్ పాల్గొన్నారు.

సుహృద్భావ వాతావరణంలో, నిర్మోహమాటంగా చర్చలు జరిగాయని తర్వాత అధికార ప్రకటన వెలువడింది.

అంతర్జాతీయ క్రెమ్లిన్‌లో తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో భారత రాష్ట్రపతి ప్రసంగిస్తూ, పాకిస్తాన్‌తో అన్ని రంగాలలో సర్వసంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని భారతదేశం వాంఛిస్తున్నదని అన్నారు.

ఇదే వైఖరిని పాకిస్తాన్ కూడా కనబరుస్తుందనే ఆశాభావాన్ని రాష్ట్రపతి వ్యక్తంచేశారు.

తాష్కెంట్ ఒప్పందం కోసం సోవియట్ ప్రధాని కొసిగిన్ నిర్వహించిన పాత్రను భారతదేశం మరువజాలదని అన్నారు. తాష్కెంట్ ఒప్పందం భారత్-పాకిస్తాన్ మైత్రీసంబంధాల అభివృద్ధికి నాందికాగలదని అన్నారు.

మధ్యప్రదేశ్ ఎన్. జి. వోల సమ్మె

బ్లాక్‌ల స్థాయికి విస్తరణ

భోపాల్, జూలై 9

ప్రభుత్వం ఆర్డినెన్సును కూడా జారీ చేయకుండా, మధ్యప్రదేశ్ ప్రభుత్వోద్యోగులనిరవధిక సమ్మె నేడు రెండవరోజు జిల్లా కార్యాలయాల స్థాయినుండి బ్లాకు కార్యాలయాల స్థాయికి విస్తరించింది.

సుమారు 4 లక్షల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నవిషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

ప్రస్తుత సమ్మెవల్ల ఉత్పన్నమైన పరిస్థితులనునేటి సాయంత్రం రాష్ట్ర మంత్రివర్గం పరిశీలించి, సంయుక్త విధాయక్‌దళ్ సమన్వయ కమిటీచేసిన సిఫార్సు మేరకు కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమంగా 1967 డిసెంబరు 1 నుండి యస్.జి వోలకు కరువుభత్యం యిస్తామని, యింకా ముందునుండి యివ్వడానికి వీలౌతుందేమో పరిశీలిస్తామని తెలియజేసింది.

1967 ఏప్రిల్ 1 వ తేదీనుండి కేంద్ర కరువుభత్యం యిచ్చేదాకా సమ్మె కొనసాగుతుందని కార్యాచరణ సంఘం మంత్రివర్గ నిర్ణయంపై విన్నర్రాత్రి తిరిగి ప్రకటించింది.

శిల్కు వస్త్రాలకు విదేశాలలో గిరాకి

మద్రాసు, జూలై 9

రాబోయే సంవత్సరంలో గణనీయంగా శిల్కు వస్త్రాలకు ఎగుమతులు పెరుగుతాయని, సిల్కు పరిశ్రమకు చెందిన ఒక ప్రతినిధి అన్నారు. ఈ సంవత్సరం పెద్దెంపు అవుతుందనుకున్నదానికన్నా 5 లక్షల విలువగల సిల్కు అదనంగా ఎగుమతి చేయగలుగుతామనే, ఆశాభావాన్ని వాణిజ్య ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ కుప్పుస్వామి చెట్టియార్ వెలిబుచ్చారు. దాదాపు 90 దేశాలకు ఎగుమతి యూరోపియన్ దేశాలకు జరుగుతుందని ఆయన అన్నారు. చేతితో తయారుచేసిన పట్టు వస్త్రాలకు ఎక్కువ గిరాకీవుంది. యూరోపియన్ దేశాలగిరాకి తట్టుకొనేందుకు లండన్ లోనూ ప్రతినిధిని ఒకరిని నియమించామని ఆయన అన్నారు.

శ్రీ కుప్పుస్వామి చెట్టి ఆధ్యాత్మ వాణిజ్య ప్రతినిధివర్గం 25 దేశాలలో పర్యటించి భారత ఎగుమతులను గురించి అవకాశాన్ని పరిశీలించింది.

కె.డి. మాలవీయాకు యు. పి. కాంగ్రెస్ ఆదేశం

లక్నో, జూలై 9

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులపై బహిరంగ విమర్శలు చేయాలంటూ మాజీ కేంద్ర మంత్రి కె. డి. మాలవీయాకు మరో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ యస్. యల్. నక్సేనాకు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. త్రిపాఠి ఆదేశం యిచ్చారు.

ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం మీద మాలవీయా ప్రభృతులు చేసిన తీవ్ర విమర్శ దృష్ట్యా ఈ ఆదేశం యిచ్చారు.

'ఆంధ్ర - మైసూరు మధ్య సరిహద్దు' తగాదాలులేవు

మైసూరు ముఖ్యమంత్రి ప్రకటన

బెంగుళూరు, జూలై 9

ఆంధ్రప్రదేశ్‌తో మైసూరు రాష్ట్రానికి ఎట్టి సరిహద్దు తగాదాలులేవని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నేడిక్కడ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

అందుచేత ఉభయ రాష్ట్రాల మధ్య ప్రాంతాలను తిరిగి సంతరించడం సరిహద్దులను తిరిగి నిర్ణయించేసరికి సమస్య తలెత్తదని ఆయన అన్నారు.

మన సరిహద్దు రాష్ట్రాలైన మైసూరు, మద్రాసు, ఒరిస్సాలలోనున్నగామాడు ఆంధ్రప్రదేశ్‌లో కలియవలసివున్న దృష్ట్యా, అగ్రమాలలో ఏ తెలుగు మాట్లాడే ప్రజల సంఖ్యను పేర్కొన్నట్లు నేడు ఆంధ్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పినట్లు ఒక వార్తాసంస్థ ప్రకటించిన వార్తపై పాటిల్ పైవిధంగా వ్యాఖ్యానించారు.

ఆంధ్ర-మైసూరుల మధ్య తనకు తెలిసినంతవరకు ఎటువంటి సరిహద్దు వివాదం లేదు పాటిల్ అన్నారు.

ఇటీవల శ్రీనగర్‌లో జరిగిన జాతీయ సమైక్యతా సమితి సమావేశంలో తాను మైసూరు ప్రధానాన్ని స్పష్టం చేశానని, రాష్ట్రాల మధ్య తిరిగి కొత్త సరిహద్దు వివాదాల్ని తలెత్తకోవడం అందరు విరుద్ధమని అన్నారు.

జాతీయ విద్యావిధానము సాయి నా

కేంద్ర మంత్రి ఎత్తిచూపు వైఖరి

న్యూఢిల్లీ, జూలై 9

విద్యా వ్యవహారాలపై జాతీయ విధాన ప్రకటనకు సంబంధించి కేంద్ర విద్యా మంత్రి డా॥ త్రిగుణ సేన్ గట్టి వైఖరి తీసుకొన్నట్లు తెలుస్తున్నది.

రేపు జరిగే సమావేశంలో యీ ముసాయిదాను కేంద్రమంత్రివర్గం చర్చించుతుంది.

ఈ ముసాయిదాలో చేర్చబడిన కొఠారి కమిటీ సిఫార్సులు అమలు పరచడాన్ని ప్రభుత్వం తిరస్కరిస్తే తన పదవిలో వుండడం సాధ్యంకాదని ఆయన తెలియచేసినట్లు తెలుస్తున్నది.

జూన్ 18 న జరిగిన సమావేశంలో విద్య రాష్ట్ర విషయం అని పేర్కొన్న వాదనను ఆయన అంగీకరించలేదని తెలుస్తూవున్నది. అన్నిరంగాలలో అన్ని స్థాయిలలో విద్యాభివృద్ధి తదితర సంహితలు యివ్వడానికి విద్యా సంస్థాన్ని ఏర్పాటుచేశారు.

ఇప్పుడున్నట్లు 18రూపాయలకుగాక, విద్యపై తలకొకరికి 40 రూపాయలు పెట్టవలసి వస్తుందని యీ సంఘం సూచించింది. ఇందువల్ల మొత్తం 2000 కోటు అవుతుంది.

పాక్‌కు సోవియట్ ఆయుధాలు

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గంచే త్వరలో చర్చ

న్యూఢిల్లీ, జూలై 9

పాకిస్తాన్‌కు సోవియట్ ఆయుధాలు యిచ్చే విషయమై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం చర్చిస్తుంది.

సోవియట్ యూనియన్‌లో భారతరాష్ట్రపతి తన 10 రోజుల పర్యటనను పూర్తి చేసుకుని, ఢిల్లీకి తిరిగివచ్చిన తరువాత కార్యవర్గంసమావేశమౌతుందని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ శివజీరావు దేశముఖ్ నేడు చెప్పారు. పార్టీ నాయకురాలు ఇందిరా గాంధీతో సమావేశ చర్చనీయాంశాలపై చర్చిస్తామని అన్నారు

శ్రీమద్దుకూరి దంపతులకు వీడ్కోలు

హైదరాబాదు, జూలై 10

మంగోలియా పర్యటనకు వెళుతున్న శ్రీ, శ్రీమతి మద్దుకూరి చంద్రశేఖరరావు దంపతులకు ఢిల్లీలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు, శ్రీమతి రాజేశ్వరరావు మంగోలియా రాయబార ప్రతినిధి ప్రభృతులు వీడ్కోలు నిచ్చారు.

శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు శ్రీమతి పద్మావతిలు మంగోలియా పర్యటనకై ఆరోగ్యకారణాలనిమిత్తం వెడుతున్న విషయం పాఠకులకు విదితమే జూలై 7 న ఢిల్లీలో వారికి ఇవ్వబడిన వీడ్కోలులో శ్రీయుతులు గుజ్జుల యల్లమందారెడ్డి, మన్యం ప్రభృతులుహాజరై పాల్గొన్నారు. శ్రీ మద్దుకూరి దంపతులు మంగోలియా వెడుతూ మాస్కోలో ఆగుతారు.

జాతీయ సమైక్యతా సమితి సమావేశం

న్యూఢిల్లీ, జూలై 10

జాతీయ సమైక్యతా సమితి సమావేశం నేడు ఢిల్లీలో ప్రారంభమైంది. ఈ సమావేశంలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రసంగిస్తారు. ఈ సమావేశంలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఢిల్లీ చేరుకున్నారు.

వచ్చే ఏడాదినుంచి జూనియర్ కాలేజీలు

వైస్ - ఛాన్సలర్లు, విద్యావేత్తల సమావేశం నిర్ణయం

హైదరాబాద్, జూలై 10

కొత్తగా ప్రవేశపెట్టబడనున్న జూనియర్ కాలేజీకోర్సును "ఇంటర్ మీడియట్" అని పిలవాలనీ, తెలుగు బోధనాభాషగా యీ కోర్సును రెండు సంవత్సరాల వ్యవధి వుండాలనీ రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యామంత్రి, ఆరోగ్యమంత్రి, రాష్ట్రంలోని నాలుగు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు యితర అధికారులు, విద్యావేత్తల సమావేశంలో నేడు నిర్ణయించబడింది.

ఈ కోర్సులో ఇంగ్లీషు భాష బోధన పటుతరం చేయబడుతుందని సమావేశానంతరం విద్యాశాఖ ప్రతినిధి ఒకరు పత్రికల వారితో ప్రసంగిస్తూ చెప్పారు.

వృత్తిశాస్త్రాలు, పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులలో బోధనాభాషగా ఇంగ్లీషు కొనసాగుతుంది.

పాఠశాలలో ఇంగ్లీషుబోధనా భాషగావున్న విద్యార్థులకు, ఈ జూనియర్ కళాశాలల్లో ఇంగ్లీషు బోధన భాషగా వుండే తరగతులుంటాయి.

వచ్చే విద్యా సంవత్సరం నుండి 5 సంవత్సరాల వరకు యీ పద్ధతి కొనసాగుతుంది.

పాఠ్యగ్రంథాలను విద్యాశాఖాధికారి పూర్తి చేస్తున్నారు.

తెలుగులో పాఠ్య గ్రంథాలు ప్రచురించే వరకు అన్ని విషయాలు కలగాపులంగా బోధిస్తున్నారు. నేడు అంగీకరించిన నిర్ణయం ప్రకారం సాంకేతిక పదాలు అంతరాయం గా ఆమోదించబడిన పదాలుగా వుంటాయి.

మామూలుగా యిలాంటి తప్పులూ వుండవు.

తమకు తెలియచేయబడినవన్నీ విద్యార్థులు పరీక్షలు వ్రాస్తారు. ఇంగ్లీషు మీడియం తీసుకొన్నవారు, వారుకావాలని కోరుకొంటే తెలుగులో గూడా పరీక్షలు వ్రాయడానికి అనుమతి యివ్వబడుతుంది.

జూనియర్ కళాశాలకు, ప్రభుత్వంగానీ, లేక ఎయిడెడు సంస్థలుగానీ యాజమాన్యం వహిస్తాయి. విశ్వవిద్యాలయాలు సాంకేతిక సంస్థల యాజమాన్యం క్రింద వుండవు.

జూనియర్ కాలేజీ తరగతులు నిర్వహించడానికి కొన్ని యూనివర్సిటీలు, హైయ్యర్ సెకండరీ పాఠశాలలను ఎన్నుకుంటారు.

అవి ఆయా ప్రాంతాలలోని సౌకర్యాల మీద ఆధారపడి వుంటుంది. వాటిలో అనేక పాఠశాలల్లో మంచి సౌకర్యాలు లేనట్లు చెప్పబడుతున్నది. ఏ. యు. సి. తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలో ఈ జూనియర్ కాలేజీ తరగతులు ఏర్పాటు చేయవచ్చు.

కాలేజీ సౌకర్యాలున్న యూనివర్సిటీలు, హయ్యర్ సెకండరీ పాఠశాలలో ఇంటర్ మీడియట్ తరగతులు నిర్వహించగలిగిన ఉపాధ్యాయులుంటే, వాటిలో యీ కొత్త కోర్సులను ప్రవేశపెట్టడానికి అనుమతిం బడుతాయి.

పాఠ్య పుస్తకాలు

విద్యాశాఖాధికారి పాఠ్యాంశాలు పూర్తి చేసిన వెంటనే బహుశా ఒక మాసంలో పూర్తిగావచ్చు - పాఠ్య గ్రంథాలు తయారు చేయవలసిందిగా ఆయా వ్యక్తులకు తెలియచేయబడుతుంది.

వృత్తిశాస్త్రాలను చెప్పే విద్యార్థుల సౌకర్యార్థం ఇంటర్ మీడియట్ తరగతులలో ఇంగ్లీషును ఎటుతరం చేయాలని నిర్ణయించారు.

బోధనాభాష వచ్చే సంవత్సరం నుండి మార్చబడుతుంది. కాబట్టి రిక్రూట్‌మెంట్ నిబంధనలు మార్చాలా లేదా అన్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

బోర్డు సభ్యులు

ఇంటర్ మీడియట్ వ్యవహారాలకు సంబంధించి ఒక శాశ్వతమైన బోర్డు ఏర్పాటు చేయబడుతుంది. తమాత్ర దీనిస్థానే తద్దినిష్ట బోర్డు ఏర్పాటు చేయబడుతుంది.

ముగ్గురు వైస్ ఛాన్సలర్లు, మూడు విశ్వవిద్యాలయాలూ ప్రతిదానినుండి యిద్దరు ప్రతినిధులు. వీరిని వైస్‌ఛాన్సలర్లు నియమిస్తారు. ప్రతివిశ్వవిద్యాలయంలోనూ కళాశాలనుండి యిద్దరు ప్రిన్సిపాల్స్ (వీరిలో ఒకరు జూనియర్ కళాశాలనుండి తీసుకొంటారు. ఈయనను ప్రభుత్వం నియమిస్తుంది). విద్యాశాఖాధికారి, వ్యవసాయ కళాశాలకు చెందిన ఒక ప్రతినిధి, సాంకేతిక విద్యాశాఖాధికారి ఈబోర్డులో సభ్యులుగా ఉంటారు.

ఈ బోర్డుఅధ్యక్షుడు పదవీకాలం పరిమితి రెండు సంవత్సరాలుంటుంది. మూడు విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్లకు ఒకరితరువాత ఒకరు అధ్యక్షులుగా వుంటారు.

కుటుంబ నియంత్రణ పథకం అమలుజరుపబడుతున్న తీరు

విజయవాడ, జూలై 8

తెనాలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు ఆదేశాన్ని పురస్కరించుకొని అమృతలూరు బి. డి. వో. ట్యూబెక్టమీ ఆపరేషన్ కేసులను టీచర్లు తీసుకొనినాకపోతే జూలై నెలజీతాలు చెల్లించబడవంటూ నిరంకుశత్వ తత్తరువును జారీచేశారు. కుటుంబనియంత్రణ పథకాన్ని అమలుజరపడానికి అధికారులు ఎంత తీవ్రనిరంకుశ పద్ధతులకు సంసిద్ధమవుతున్నారో తెలిపే ఈ ఉత్తరువు ఇంగ్లీషు నకలును (తెలుగులో యథాతథంగా) దిగువ యిస్తున్నాం. —సం॥

పంచాయతీ సమితి ఆఫీసు : అమృతలూరు

ఆర్. సి. నెం. 1913/68 A తేదీ : 27.6.68

మెమో

విషయం : పంచాయతీ సమితి ; అమృతలూరు కుటుంబ నియంత్రణ - ట్యూబెక్టమీ ఆపరేషన్స్ - లక్ష్యాల నిర్ణయం.

రిఫరెన్సు : రివెన్యూ డివిజనల్ ఆఫీసరు డి వో ఆర్. సి. డి 6795/68 తేదీ 18.6.68

తెనాలి రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు 27.6.68 వ తేదీన పంచాయతీ సమితి ఆఫీసులో ఒక సమావేశం జరిపి ట్యూబెక్టమీ ఆపరేషన్ కేసులను సంపాదించాలనీ, ఒక్కొక్క వ్యక్తి సాధించవలసిన లక్ష్యాలను ఈ దిగువ విధంగా నిర్ణయించాలని ఆదేశించారు.

ఉద్యోగి పేరు	సాధించవలసిన లక్ష్యం
1. విలేజి లెవెల్ వర్కర్	5
2. గ్రామ సేవిక	10
3. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (డబ్ల్యు. సి. డబ్ల్యు.)	15
4. ప్రతి ఉపాధ్యాయుడు	1

10.7 1968 లోగా ఈ లక్ష్యాలను వారు పూర్తిచేసి ఈ ఆపరేషన్లను చేయించుకోవడానికి యిష్టపడిన వారి పేర్లను, వారి అభీష్టపత్రాలతో సహా 10.7.68 లోగా సమర్పించాలి.

ఎలిమెంటరీ స్కూలు హెడ్మాష్టర్లు, తమ స్కూళ్ళలో పనిచేస్తున్న టీచర్లు ఈ పథకంగా సంపాదించిన అభీష్టపత్రాలను సేకరించి జూలై నెలజీతాలిచ్చేటప్పుడు సమర్పించాలి. ఈ కార్యాలయానికి సమర్పించాలి.

ఆవిధంగా చేయని పక్షంలో జూలై '68 నెలకాల బిల్లులు చెల్లించబడవు

ట్యూబెక్టమీ శిబిరం 1968 ఆగస్టులో తెనాలిలో జరుగుతుంది దీనికి ప్రథమ స్థానం యిచ్చి 10.7.68 నాటికి తప్పక ఈ కోటాలను సమర్పించాలి.

(సం.) పి. వీరాసింగ్,
బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు, అమృతలూరు.

/టి.సి.ఎస్ బి వో/

విలేజి లెవెల్ వర్కర్లకు, గ్రామ సేవికలకు ఇ వో. (డబ్ల్యు. సి. డబ్ల్యు) హెడ్మాష్టర్లకు - తగు చర్యల నిమిత్తం, సమాచారం నిమిత్తం తెనాలి రెవెన్యూ డివిజనల్ ఆఫీసరుకు సమర్పించబడింది.

సూళ్ళూరుపేట

అభిరామ నూలు మిల్లు యజమాని దుశ్చర్య

అక్రమంగా 11 మంది కార్మికుల తొలగింపు

నెల్లూరు, జూలై 10

నెల్లూరుజిల్లా, సూళ్ళూరుపేట అభిరామ నూలుమిల్లుయజమాని. అన్యాయంగా ఉద్యోగం నుండి 11 మంది కార్మికులను యీనెల 8 న తొలగించాడు.

తమను శాశ్వతంగా పనిచేసే కార్మికులకు చేసేటట్టు చూడవలసిందిగా విజ్ఞప్తి చేసూ జిల్లా కార్మిక నాయకుడు శ్రీ పి. రామకోటయ్యద్వారా లేబర్ ఆఫీసరుకు ఇటీవల 25 మంది కార్మికులు మెమోరాండం యిచ్చారన్న కారణంగా తొలగింపు జరిగింది.

ఈ యజమాని మిల్లులో యిలాంటి పిలుపునను పాటించడంలేదు. కార్మికులకు చాలా తక్కువ వేతనాలు యిస్తున్నాడు. తరుపు పిల్యంలాంటూ దేమీ యివ్వడంలేదు. శలవులు అసలేలేవు. ఏ కార్మికుడు శాశ్వత కార్మికుడుగా చేయబడకుండటానికి ఎత్తుగడలు తీసుకొంటున్నాడు.

ఎవరైన కార్మికుడు యిష్టమైనా తన యిబ్బందులను గురించి తెలియచేస్తే అతన్ని వెంటనే తొలగిస్తున్నాడు.

కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కామరాజ్ నాడార్ తమ స్నేహితుడని యజమాని చెబుతున్నాడు. ముఖ్యమంత్రి తన చేతులోని వ్యక్తి అని గప్పాలు కొడుతున్నాడు

తొలగింపబడిన కార్మికులు చాలా దూర ప్రాంతాలనుండి వచ్చినవారు. వారికి యిలువు గానీ, యితర జీతభత్యాలుగానీ ఏమీలేవు.

తొలగింపబడిన కార్మికులలో స్త్రీ పురుష కార్మికులున్నారు.

రేపు ఉదయంనుండి మిల్లు గేటువద్ద రెండు రోజులపాటు నిరాహారదీక్ష చేయాలని నిర్ణయించారు. తమ న్యాయమైన కోర్కెలను బహిర్గతంచేసి ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాదులోని మంగళ్‌హాట్, బజారు హాట్, కాచిగూడ ప్రాంతాల్లోని దుకాణాలపై నేరపరిశోధకశాఖ అధికారులు దాడి చేసి 60 బస్తాల దొంగ నిమ్మం పట్టుకున్నారు.

గుంటూరు సిటిజన్స్ ఫ్రంట్ నీచపువెత్తులు

ప్రజలు సాగనీయరాదని ప్రజాసమితి నాయకుల విజ్ఞప్తి

గుంటూరు, జూలై 9

పట్టణ ప్రజల చేతిలో ఓటమి పాలయిన గుంటూరు సిటిజన్స్ ఫ్రంటు నాయకులు 11 వ తేదీన జరగనున్న మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల్లో ప్రజాసమితిని అధికారంలోనికి రాకుండా చేయుటకు నీచమైన కుట్రలు పన్నుతున్నారని, ఈ కుట్రలను నిరోధించుటకు ప్రజలు ముందుకు రావాలని 20 వేలమంది హాజరైన బహిరంగసభలో ప్రజాసమితి నాయకులు ఉద్ఘాటించారు.

నేటి సాయంత్రం గాంధీ పార్కులో ప్రజాసమితి ఆధ్వర్యాన జరిగిన సభకు పెద్దగా ప్రచారంకూడా లేకుండానే ఎంతో ఉత్సాహంగా అన్ని వర్గాల ప్రజలు అరుదెంచారు. రెండు సార్లు లైటు పోయాయి. సభా నిర్వహణకు అంతరాయం ఏర్పడినప్పటికీ ఎంతో సహనంతో చివరవరకూ కూర్చొని ప్రజలు సభను విజయవంతం చేశారు. ప్రజల ఆకాంక్షను ప్రజల తిప్పలను ఈ సభ ప్రత్యక్ష అంటే అతిశయోక్తికాదు.

సభకు ప్రజాసమితి నాయకులు శ్రీ కనపర్తి నాగయ్య అధ్యక్షత వహించారు. వారితోపాటు ప్రజా సమితి అధ్యక్షులు శ్రీ నడింపల్లి నరసింహారావు పాల్గొనారు. పొన్నలగడ్డ తోషీ, ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ మల్లయ్యలింగం, పట్టాభి జనసంఘ నాయకులు శ్రీ మద్దినేనవరాజాగార్లు వేదికపై ఆసీనులయ్యారు.

ఫ్రంట్ నాయకుల ప్రజాస్వామ్యం

శ్రీ కనపర్తి నాగయ్య మాట్లాడుతూ ఇలా అన్నారు. సిటిజన్స్ ఫ్రంటు పాలనపై జూన్ 27 వ జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో ప్రజలు తిప్పలేని తిప్పు నిచ్చారు. ఫ్రంట్ పాలనను నిరసించారు. అత్యధిక సంఖ్యలో ప్రజాసమితి అభ్యర్థులను ఎన్నుకున్నారు.

ప్రజల శ్రేయస్సు, పట్టణాభివృద్ధి ఫ్రంట్ నాయకుల ధ్యేయం కాదు. ఏదోవిధంగా మున్సిపాల్టీని ఆక్రమించుకొని ప్రజల సొమ్ము స్వాహా చేయడమే ప్రధాన ధ్యేయంగా వుండుకున్నారు. అందుకే కొండపు ఇండిపెండెంట్ కౌన్సిలర్లను, ఫ్రంట్ కౌన్సిలర్లను హైదరాబాదుకు తీసుకొనిపోయి బంధించారు. వారిని తమవైపుకు త్రిప్పుకొనుటకు డబ్బు, ఐస్క్రీములు, సారా, గుప్పిస్తున్నారు. తమకి బలముందని గారడీచేసి నమ్మించాలని చూస్తున్నారు" అని అన్నారు.

శ్రీ నడింపల్లి నరసింహారావు పంతులుగారు మాట్లాడుతూ కొండపు ప్రజల శ్రేయస్సు కొరకు పదవుల్లోనికివస్తే, మరికొందరు తమ శ్రేయస్సు కొరకు పదవులను ఆక్రమిస్తారని అన్నారు.

సిటిజన్స్ ఫ్రంట్ నాయకులు ఆరాటపడుతున్నది ప్రజలకు మేలు చేయాలని కాదు. ప్రజల సొమ్మునెట్లా స్వాహా చేయాలని మాత్రమే.

కౌన్సిలర్లను కొందరు స్వార్థపరులు, కొందరు విరోధించాలంటే తాము ఎన్నుకున్న కౌన్సిలరు తమ అభీష్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించినప్పుడు ప్రజలే అటువంటివారిని వెనక్కు పిలిచివేసే అధికారం ఉండాలి. లేకపోతే చైర్మన్‌ను కౌన్సిలర్లు ఎన్నుకునే పద్ధతిని మార్చాలి. శ్రీ హనుమయ్య చైర్మన్ పదవి కొరకు లక్షమూడైనా ఇస్తు చేశారని అంటూ వీరే పేదలు గుడిసెలు వేసుకుంటే పోలీసులనుతెచ్చి పేదలపై తుపాకులు ఎక్కుపెట్టి చారని అన్నారు.

సిటిజన్స్ ఫ్రంట్ నాయకులు అడకట్టాలంటే ప్రజలు ముందుకొచ్చి అటూ ఇటూ గంతులేసే కౌన్సిలర్లను ఫ్రంట్ నాయకుల వంచన చేరి ప్రజలను మోసం చేయుటకు సమకట్టిన ప్రజద్రోహులను, పెత్తందారులను నిలదీసి నిర్మాణాత్మక పాత్రవహించు నట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు.

ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ మల్లయ్యలింగం మాట్లాడుతూ, గుంటూరు ప్రజల త్యాగనిరతులు చైతన్యవంతులు. అని గత చరిత్ర చాటి చెబుతున్నదన్నారు. ప్రజల చైతన్యానికి 11 వ తేదీన జరగనున్న చైర్మన్ ఎన్నిక నిదర్శనం కావాలని అంటూ కోయంబత్తూరు నోట్లు, బస్సు రూట్లు సాధించుట ఎవరూ ప్రజల సొమ్ముతో కాదేయుటకు సిటిజన్స్ ఫ్రంట్ నాయకులు యత్నిస్తున్నారని అన్నారు.

ఫ్రంట్ పాలనలోని మున్సిపల్ గుడిస్తాను కట్టించుకున్న గాంధీపార్కులోని గుడిస్తాను క్లబ్ కొందరు ఫ్రంట్ నాయకుల క్లబ్బుగా మారిందని అంటూ ఎన్నెన్నో రాయలు. ఎందరికో అవమానాలు అర్థబ్బులో జరిగాయని అన్నారు. కాంగ్రెసు పేరుతో చెలామణిలేక ఫ్రంట్ ముసుగేసుకున్నారని అంటూ కమ్యూనిస్టు పార్టీ తానే మున్సిపల్ పాలనను సక్రమంగా నిర్వహించగలదని అనుకోవటం లేదని. చిత్తశుద్ధిగల ఇతర ఎడిలూ, వ్యక్తులు సహకారం, సమిష్టి కృషితో మాత్రమే సక్రమ పాలనను ఏర్పరచుటకు అవకాశముందని నమ్మి ప్రకాశమిని నిర్మాణమునకు ఉపక్రమించిందని అన్నారు.

ఫ్రంటుకు వ్యతిరేకంగా సక్రమ పాలన ఏర్పరచుటకూడా కమ్యూనిస్టుపార్టికి న్యాయంగా రావలసిన వైస్ ఛైర్మన్ పదవి త్యాగం చేయుటకూడా సంసిద్ధంగా వున్నదని తెలియ చేశారు.

ప్రజలకిచ్చిన వాగ్దానాలు నమ్మబలికి కౌన్సిలర్లను అమ్మాడానికి సిటిజన్స్ ఫ్రంటు అనుకున్న నాటకాన్ని, నీచమైన పన్నుగడలను అందిస్తూ మాట్లాడారు.

బొంబాయిలో కమ్యూనిస్టుపార్టీ ప్రదర్శన

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన

బొంబాయి, జూలై 10

మహారాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా మిన్న బొంబాయిలో రాష్ట్రకమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన 500 మందితో యాత్ర జరిగింది.

ఆజాద్ మైదాన్‌నుండి కౌన్సిల్ భవనానికి పూర్వకంగా జరిగింది.

జాతీయ పరిశ్రమను జాతీయం చేయాలనీ మూసివేయబడిన మిల్లులను ప్రభుత్వం తీసుకోవాలనీ, నిరుద్యోగులకు ఉద్యోగాలు యివ్వాలని డిమాండ్ చేశారు.

పశ్చిమబెంగాల్ భవనంముందు ఊరేగింపు పోలీసులతో ఆగింది. కౌన్సిల్ భవనంలోకి ప్రతినిధివర్గం వెళ్ళి మెమోరాండం సమర్పించారు.

పాఠ్య పుస్తకాల ముద్రణలో జాప్యం

మంత్రి ఒప్పుకోలు

హైదరాబాద్, జూలై 10

1966 - 67 సంవత్సరంలో ముద్రించవలసిన 8, 9 వ తరగతి పాఠ్య పుస్తకాల వాతావరణం అందకేయడంలో ఆలస్యం జరిగిందని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ రామకృష్ణారావు శాసనసభలో శ్రీ డి. నరసింహం ప్రశ్నకు సమాధానంచెబుతూ అంగీకరించారు.

1966.67 సంవత్సరంలో ఐదు కోటి రూపాయలకు మొత్తంలో పై కారణంగా 8.04 లక్షల రూపాయలు ఖర్చుచేయకుండా మిగిలిపోయాయని తెలిపారు.

1966.67 సంవత్సరంలో ముద్రణలో జాప్యం జరిగినప్పటికీ 9 వ తరగతి ఆంగ్ల వాచకం మినహా మిగతా పాఠ్యపుస్తకాలు, వార్షికపరీక్షలు అందకగానే లేక ముందుగానే ఆలస్యం జరిగినా, విడుదల చెయ్యడం ఆలస్యం కాలేదు అన్నారు.

విద్యామంత్రికి స్పీకరు ఆదేశం

పాఠ్యపుస్తకాలపై వేసిన ఉన్నత స్థాయి కమిటీలో ఎవరెవరు ఉన్నారో విద్యామంత్రి పూర్తి సమాచారం తెలుపుతూ సభ్యులకు అందజేయాలని స్పీకరు శ్రీ వి. వి. సుబ్బారెడ్డి విద్యామంత్రిని ఆదేశించారు. 1965 లో నియమించిన టెక్స్‌బుక్ కమిటీ స్థానే వెంకటాచలపతి కమిటీ ఎవరెవ్వరిని ఎలా నియమించారో తెలియజేయవలసిందిగా విద్యామంత్రిని కోరగా, ఆయన సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేదు అనేక సందేహాలు వ్యక్తం చేయగా, స్పీకర్ పై ఆదేశం యిచ్చారు.

టెక్స్ట్ పుస్తకాల దాయకరణను వ్యతిరేకిస్తూ వాటిని తిరిగి పెట్టేటు ప్రయత్నాలు యిచ్చే నమస్కే లేదని విద్యామంత్రి అన్నారు.

టెక్స్ట్ పుస్తకాల సరఫరా ఆలస్యంగా జరుగుతోందని, కమిటీ తయారుచేసిన టెక్స్ట్ పుస్తకాల్లో ఏ పరిశీలనగా తప్పులు వుంటున్నాయనీ సభ్యులు సమస్యను ప్రస్తావించారు.

అనుకున్న కాలంలో పుస్తకాల ప్రచురణ పూర్తి కానందుకు, పాఠ్యపుస్తకాలు ప్రచురణ యిచ్చేటప్పుడు ఎక్కువ ధరలు వసూలు చేయడం, సరిగ్గా ప్రజల సొమ్ముతో కాలేజ

విశాలాంధ్ర

1968, జూలై 11 గురువారం

కంపెనీ విరాళాలు

రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళాలిచ్చే పద్ధతి అవినీతికి మూలం. ఈ అవినీతిద్వారా ప్రధానంగా లాభపడుతున్న పార్టీ కాంగ్రెసు. ఐనప్పటికీ ప్రజావత్తిడివల్ల, రాజకీయపార్టీలకు కంపెనీలు విరాళాలిచ్చే పద్ధతిని నిషేధించేందుకు ప్రభుత్వం పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టింది.

ఇప్పుడా బిల్లుకు పురిట్లోనే సంధి కొట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

ఈబిల్లును ఉపసంహరించకపోతే ఇక ఎన్నికలలో కాంగ్రెసుకు ధనికవర్గాలనుండి విరాళాలురావటం అసంభవమని మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసు ఓటమి తధ్యమని శ్రీ పాటిల్ వత్తిడి తెస్తున్నాడు తన అనుయాయి ఐన శ్రీ నిజలింగప్పను కాంగ్రెసు అధ్యక్ష పదవికి రాజీనామా చేయవలసిందిగా కూడా కోరుతున్నాడు.

కాంగ్రెసు ఇంతకాలం ఎన్నికలలో గెలవటానికి ప్రధానమైన తోడ్పాటు ఏదో, పాటిల్‌కు తెలిసినంతగా మరొకరికి తెలియదు. కనుకనే, ఈబిల్లుకనుక చట్టంపై తేలుకకాంగ్రెసుకు పుట్టగతులుండవని పాటిల్ భయం.

ఒక్క పాటిల్ ఏమి? కాంగ్రెసు నాయకు లందరికీ ఈ విషయం తెలుసు.

కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నికలలో గుత్తపెట్టబడిదారు బిర్లా డబ్బు సంచులతో ప్రత్యక్షంగా జోక్యం చేసుకున్నాడన్న వార్త లున్నాయి. పార్లమెంటులోని కాంగ్రెసు సభ్యులలో దాదాపు వంద మంది నెలవారీగా ఏదో రూపంలో బిర్లా, తాతాల వంటి గుత్త వర్గాల నుండి వేతనాలు పుచ్చుకుంటున్నవారే. బిర్లా కంపెనీల కుంభకోణంపై దర్యాప్తు జరిపాలనే ప్రస్తావన వచ్చినప్పుడు ఉప ప్రధాని మురార్జీ, కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ఒకసారి ఇలా వ్యాఖ్యానించాడు,

"మనలో బిర్లా సహాయాన్ని పొందని వారెవరు? అట్టి బిర్లాలపై మనం ఎలా విచారణ పెట్టగలం."

కాంగ్రెసు నాయకత్వానికి గుత్త పెట్టుబడి దారులకూ ఉన్న సన్నిహిత అనుబంధానికి ఈ ఉదహరణచాలు.

కాగా ఇటీవల గుత్త వర్గాలు కేవలం కాంగ్రెసు నాయకత్వానికి మాత్రమే కాక, స్వతంత్రపార్టీ నాయకత్వానికి వైతం ధన సహాయంచేస్తూ వచ్చాయి. ఈ విధంగా గుత్త వర్గాల ఆదరణ తమపై తప్పిపోతున్నదనే పాక్షిక దృష్టికూడా, కంపెనీ విరాళాలపై నిషేధం పెట్టాలనే ప్రభుత్వ ఆలోచనకు ఒక కారణం.

ఏదిఏమైనా ప్రజావత్తిడి ఫలితంగా ఈ బిల్లును ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టి ఇప్పుడు తిరిగి తన పార్టీ స్వార్థ ప్రయోజనాల దృష్ట్యా, ఆ బిల్లును వీలైతే మొత్తం ఉపసంహరించ డానికో లేక ఆదరణలో నిర్వీర్యం చేయడానికి యత్నిస్తున్నది.

ఈ పన్నాగాలను ప్రజాతంత్రపార్టీలు సాగనివ్వరాదు.

గుత్త వర్గాలు రాజకీయపార్టీలకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ధన సహాయం చేయటం అంటే ధనబలం ద్వారా స్వేచ్ఛా ఓటింగ్ వ్యవస్థను తారుమారు చేయటం తప్ప మరొకటికాదు. ఈ దురాగతం సాగినంతవరకు ఎన్నికల పద్ధతి ప్రజాభిప్రాయానికి ప్రతిబింబం కాకపోగా, ధనికవర్గాలపట్టుకు, మోసానికి, అవినీతికి ఆలవాలమౌతుంది.

కనుక పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సక్రమంగా ఎట్టి వత్తిడులు లేకుండా కొనసాగాలనుకోరే ప్రతి ఒక్కరూ, కాంగ్రెసు నాయకత్వం ప్రస్తుతం సాగిస్తున్నకుట్రను ఖండించాలి. కంపెనీ విరాళాల బిల్లును ఏ పరిస్థితిలోనూ తిరగదోడరాదనీ. దానిని మరింత ధృఢతరంచేసి, చట్ట రూపం ఇవ్వాలని ఆందోళన చేయవలసి ఉంటుంది.

ప్రభుత్వ వివక్ష

మత సామరస్యానికి, శాంతికి ప్రమాదం కలిగించే విధంగా వ్రాస్తున్నాయనే పేరుతో రాష్ట్రంలోని సుమారు 19 పత్రికలకు, రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార ప్రకటనలను రద్దుచేసింది. స్థానిక సంస్థలకు ప్రభుత్వ సంస్థలకు కూడా ఆ విధమైన ఉత్తర్వు లిచ్చింది.

ప్రభుత్వం పేర్కొన్న 19 పత్రికలలో హెచ్చు భాగం హైదరాబాదులో వెలువడే వార పత్రికలున్నాయి. మత కల్లోలాలను రెచ్చగొట్టే శక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలను తీసుకోవలసిందే అట్టి పత్రికలకు ఆడ్వర్టయిజ్‌మెంట్లు రద్దుచేయడం కూడా సరైనదే.

కాగా ప్రభుత్వం పేర్కొన్న 19 పత్రికలలో పేట్రియట్, లింక్, ఆంధ్రజ్యోతివంటి పత్రికలుండటం ఆశ్చర్యం. ఈ పత్రికలు మత కులతత్వాన్ని రెచ్చగొట్టేవి కాకపోగా, ఆధారణికి వ్యతిరేకంగా నిరంతరం కృషిచేసే పత్రికలని, విజ్ఞులందరికీ తెలుసు.

ఇట్టి పత్రికలకు కూడా పై ఉత్తర్వు క్రింద వ్యాపార ప్రకటనలు నిషేధించటం కేవలం రాజకీయ వివక్షతతోనో, లేక వ్యక్తిగత ముతా రాజకీయాల దృష్టితోనూ జరిగిన చర్యగానే చెప్పాలి కనుక ఈ చర్యను నిరసిస్తూ, ఆమేరకు ప్రభుత్వం తన ఉత్తర్వును సవరించుకోవాలని కోరుతున్నాము.

కాంగ్రెస్ గెలుపొందేందుకు పరిస్థితులు అనుగుణంగా వున్నాయనీ, వ్యక్తిగత తగాదాలు కాంగ్రెస్ అవకాశాలకి దారి తీస్తాయనీ, ప్రజలెప్పుడూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా లేరని ఆమె అన్నారు.

మధ్యంతర ఎన్నికలు బెంగాల్ కాంగ్రెస్‌కు ఒక పరీక్ష, భారత దేశంకాక పూర్తి ప్రపంచం యిక్కడ కాంగ్రెస్ ఎంత వరకు విజయం సాధిస్తుందో చూస్తామని వేచివుందని ఆమె చెప్పారు.

కాంగ్రెస్‌లోని ఒక గ్రూపు వినతి

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్‌లోవున్న ముఠా పరిస్థితిని తొలగించేందుకు ఒక అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా శ్రీప్రఫుల్ల కాంతి ఘోష్ నాయకత్వాన కొందరు కాంగ్రెస్ సభ్యులు ప్రధాని మంత్రికి వినతి పత్రం సమర్పించారు.

పార్టీలో ముఠాలు కట్టి 1967 ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు కొందరు కాంగ్రెస్ అపజయానికి కారకులైనారని వారు ఆరోపించారు.

వరిపంట ఎకరాకు 5120 కిలోలు

కేరళ రైతు కృషి

తిరువనంతపురం, జూలై 9

బిఆర్.కె వరిపంటగడ్డిని వుపయోగించి కేరళలోని కొట్టాయం జిల్లాలో ఒక రైతు అత్యధిక పంటపండించాడు.

ఈ రైతు ఎట్టుమానూరు డ్రాయిలు చెందిన వాడు. పేరు శ్రీ ఆబ్రహాంతోమస్ ఎకరానికి 5120 కిలోలు పండించాడు.

సూయజ్ ప్రాంతంలో ఉద్రిక్తత

ఇజ్రాయిల్ కాల్పులఫలితం

కైరో, జూలై 9

సూయజ్ పట్టణంపై నిన్న ఇజ్రాయిల్ దళాల కాల్పులఫలితంగా 43 మందిస్త్రీలు మరణించారని 67 మంది గాయపడ్డారని సూయజ్ గవర్నరు నేడు తెలిపాడు.

గాయపడ్డవారిలో కొందరి పరిస్థితి విషమంగా వున్నదని ఆయన చెప్పాడు.

నిన్న ఇజ్రాయిల్ అరబ్ దళాలమధ్య సూయజ్ కాలువ ప్రాంతంలో కాల్పులు మూలంగా అక్కడి పరిస్థితి ఉద్రిక్తత తీవ్రంగా ఉన్నదనీ నేడు అరబ్ ప్రపంచం సర్వసన్నద్ధం గావించబడినదనీ తెలుస్తున్నది.

పెద్ద సంఖ్యలో ఇజ్రాయిల్ వైమానికులు మండిపడటంగాను గాయపడటంగాను జరిగి ఉంటుందని రేడియోలు. ఎంతో మందు గుండు సామాగ్రి నిల్వలు, నౌకలు గాలింపబడ్డాయని ఒక అరబ్ సైనికాధికారి తెలిపాడు.

సూయజ్ పట్టణంలోని జనసాంద్రత గల్గిన ఎల్ అర్బీన్ ప్రాంతంలో ఇజ్రాయిల్ దళాలు కాల్పులం కాల్పులు జరుపుతూ ఈతిష్టు పైనుండి తిరిగి కాల్పులు జరిపారని ఆ ప్రతినిధి తెలిపాడు.

మూడుసార్లు దళాలవారీగా కాల్పులు జరిగినాయనీ, మూడవది రాత్రి 41 నిమిషాలపాటు జరిగాక కాల్పుల విరమణ ఏర్పాటు జరిగిందనీ ఆయన తెలిపాడు.

ప్రతిపక్షి ఇజ్రాయిల్ ముందు కాల్పులు ప్రారంభించిందనీ, అరబ్ అందుకు తగు సమాధానమిచ్చి వారి కాల్పులను కట్టించిందనీ అరబ్ సైనిక ప్రతినిధి చెప్పాడు.

జలమార్గాల దాటుచేత సర్వేకై అరబ్ కృషి జరిగిన సందర్భంలోనే అనంతరం మరలా సూయజ్ కాల్వవద్ద పెద్ద ఎత్తున కాల్పులు జరిగినట్లు ఇవి ప్రధమం.

మాజీ రాజాల సమావేశం

న్యూఢిల్లీ, జూలై 9

రాజభరణాలను రద్దు చేయాలనే ప్రభుత్వ విధానం గురించి చర్చించే నిమిత్తం కాంగ్రెస్ పార్టీలోని మాజీ సంస్థానాధీశులు ఢిల్లీలో సమావేశం జరపనున్నారు. అయితే వారా సమావేశం ఎప్పుడు జరిపేదీ ఇంకా నిర్ణయించబడలేదు మొత్తంమీద పార్లమెంటు సమావేశానికి ముందుగానే ఈ సమావేశ మవుతారని పరిశీలకులు భావిస్తున్నారు.

సోవియట్ ఎడ మన విధానం మారదు

పాకిస్తాన్‌కు సోవియట్ ఆయుధాల సరఫరా వార్తలపై ప్రధాని వ్యాఖ్య

కలకత్తా, జూలై 9

పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరాచేస్తున్నట్లు వార్తలు వచ్చినంత మాత్రాన సోవియట్ యూనియన్‌వల్ల మన విదేశాలలో మెలంటి మార్పు ఉండదు అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు అస్సాం పర్యటన మంది తిరిగివస్తూ, డమ్ డమ్ విమానాశ్రయంలో దిగినప్పుడు పత్రికలవారితో చెప్పారు.

ఎవరికైనానరే సాయంఅందజేసేహక్కు ప్రతిఒక్క దేశానికీ వుంటుంది. అందులో లోకం పెట్టకునేదని మనకులేదు అని ఆమె అన్నారు.

గత అనుభవం

అయితే గతంలో అమెరికావారు పాకిస్తాన్‌కు ఆయుధాలిచ్చిన అనుభవం మనకు వున్నది. అమెరికావారు పుచ్చుకున్న ఆయుధాలను పాకిస్తాన్ మనపై ప్రయోగించింది. సోవియట్ యూనియన్ పాకిస్తాన్‌కు అదుపులో పెట్టగలదా అని మన అనుమానం అన్నారామె.

యస్. యస్. పి నాయకుని ఆగ్రహం

న్యూఢిల్లీ, జూలై 9

పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయాలన్న సోవియట్ నిర్ణయం పట్ల ఆగ్రహావేశాల్ని ప్రకటించారు అని సంయుక్త సోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ డాంగేశ్వర్ సేడేక్కడ ఒక ప్రకటన చేశారు. "పాకిస్తాన్‌కు సోవియట్ భారీ ఎత్తున ఆయుధాలు అందజేస్తున్నదన్న వార్త మాకు తీవ్రాతి తీవ్ర ఆశ్చర్యం కల్గించలేదు. ఎందుకంటే తాష్కెంట్ ఒప్పందం వచ్చి మోసపోనీ, భారత దేశాన్ని అవమానించేందుకు వచ్చిన కుట్ర అనీ అనుకుంటి మాపార్టీ అభిప్రాయం. పాకిస్తాన్‌కు సోవియట్ ఆయుధాల సరఫరా, భారత పాకిస్తాన్ అంశ్యముల్యంగా కాశ్మీర్‌లో ఉద్రిక్తతను పెంచుతుందనేది స్పష్టం. భారత ప్రభుత్వం తన విదేశాంగ విధానంలో యీ అనుభవం నుంచి గుణపాఠంగా తీసుకోవాలని కోరుతున్నాం అన్నారాయన.

వాజ్‌పాయ్ ఆక్రోశం

నాగపూర్, జూలై 9

పాకిస్తాన్‌కు సోవియట్ ఆయుధ సరఫరా నిర్ణయం భారత్ స్నేహవిశ్వాసాలను ఉల్లంఘించటమేనని, సోవియట్ పాకిస్తాన్ వైపుకు తన విధానాన్ని మార్చుకొంటున్నదని జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారి వాజ్‌పాయ్ నేడు ఆరోపించారు.

పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాచేసే విషయంపై తన నిర్ణయాన్ని సోవియట్ భారత్‌కు తెలియపరిచిందన్న వార్తలను అయన పత్రికలవారి దృష్టికి తెస్తూ,

భారత్‌తో స్నేహం తమకు ప్రధానం అని సోవియట్ అంటున్నప్పటికీ సోవియట్ విధానం పాకిస్తాన్‌వైపుకు మొగ్గుతున్నదని ఆయన ఆరోపించారు.

పత్రికలలో ప్రచురించబడిన వార్తలు నిజమైతే పాకిస్తాన్‌కు సోవియట్ ఆయుధాల సరఫరా చేసినట్లయితే అని మరింత విపరీత పరిణామాలకు దారి తీస్తుందని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్ వ్యవహారాలు

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణసింగ్ రాజీనామా చేసినట్లయితే విధాయక్‌దళ్ ప్రభుత్వం తప్పక కూలిపోతుందనీ శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

అందుకే జనసంఘ్ మంత్రులు ఆపగుచు ఇంకా మంత్రివర్గంలో చేరలేదనీ, ఆ విషయం తేలేవరకూ వారు చేరరనీ ఆయన అన్నారు.

పశుగణాభివృద్ధికి భారీసాయం

హైదరాబాద్, జూలై 9

రాష్ట్రంలోని పశుగణాభివృద్ధికి, పశు రక్షణ నివారణ సంఘం పెద్దఎత్తున సహాయం చేస్తుంది. దీనికోసం ఎనుముల ఆహారం కొరకు ఒక ఫ్యాక్టరీ హైదరాబాద్‌లోను, 8 పాలస్యాంపులను ఒక పశుల కేంద్రాన్ని నిర్మిస్తారు.

ప్రసంగ వ్యవసాయ ఆహార సంఘం, ఆస్ట్రేలియా మొదలైన దేశాల పశుగణాభివృద్ధికై ఆర్థికసహాయం చేస్తుందని పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, వజనంజేయశాఖ డెక్కెల్ తెలియజేశారు.

మేరిలాండ్ అమెరికాలో జరగనున్న పశుఅభివృద్ధికై జరిగే సహకారం భారతదేశ ప్రతినిధిగా శ్రీ కృష్ణారావు పాల్గొనబోతున్నారు.

ఫైర్మెన్ల సమ్మె

సంప్రతింపులు విఫలం

న్యూఢిల్లీ, జూలై 9

దక్షిణ, దక్షిణమధ్యరైల్వేలలో జరుగుతున్న ఫైర్మన్ల సమ్మెల పరిష్కారం గురించి, దక్షిణరైల్వే ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షులు, శ్రీ ఆనంద నంబియార్, రైల్వేల సహాయమంత్రి శ్రీపరిమళ ఘోష్‌తో నేడు జరిపిన సంప్రతింపులు విఫలమైనాయి

మంత్రివద్ద నుండి శ్రీ నంబియార్‌కు యీరోజు రాత్రి ఒక లేఖ వచ్చింది. "వారి ఏ ఒక్క కోర్కెను కూడా మంత్రి ఆమోదించలేదు" అని శ్రీ నంబియార్ పత్రికలవారితో చెప్పాడు.

మంత్రివాగ్దానాలను ఆమోదించాల్సిందిగా చెప్పే పరిస్థితిలో లేనపుడు, సమ్మెయింకా ఉధృతంగా కొనసాగుతుందని తాను భావిస్తున్నానని శ్రీ నంబియార్ అన్నాడు.

తొందర శ్రీ పరిమళ్ ఘోష్, శ్రీ నంబియార్ రాసిన లేఖ దాటికి తాము ఇచ్చిన సమాధానాలను పత్రికలవారికి విడుదలచేస్తూ సమ్మె కొనసాగింపును సరియైన కారణా లేవీ లేవనీ, శ్రీ నంబియార్ లేఖలో పేర్కొన్న డిమాండ్లన్నీ పరిశీలిస్తానని వాగ్దానం చేశాననీ, అందువల్ల నంబియార్ సమ్మె విరమణకు తోడ్పడుతాయని అన్నారు.

నంబియార్ లేఖలో 12 గంటల డ్యూటీ పరిమితి ప్రధానాంశమనీ, పనిగంటల విషయాన్ని రైల్వేబోర్డుకు నివేదించామనీ, ఇంతేకాకుండా రైల్వే ప్రమాదాల నివారణ కమిటీ పనిగంటల విషయంలో వచ్చే డిసెంబరు లోగా నివేదిక సమర్పించవలసి వుందని మంత్రి అన్నాడు.

ఫైర్మన్లపై పగపట్టింపు చర్యలు తీసుకున్న కేసులు విషయాన్ని ప్రస్తావిస్తూ అయన అవి స్థానిక పరిధానంకు సంబంధించినవని అన్నాడు.

మెరిలీ అంపెన్సు ప్రయోజనపు అంపెన్సు పునర్వ్యవస్థీకరించాలనే డిమాండ్‌ను మంత్రి ఈ విషయాన్ని పరిశీలించేందుకు ఒక కమిటీని నియమించామనీ అన్నారు.

ఆందోళనలో పాల్గొన్న ఫైర్మన్ల విషయం వారు జూలై 10 వ తేదీ మధ్య రాత్రిలోగా డ్యూటీలో చేరినట్లయితే సానుభూతితో పరిశీలిస్తామని, వారి సమ్మె అక్రమమైనదనీ, జాతి ప్రయోజనాలకు ఎంతో దెబ్బతిన్నాయని మంత్రి అన్నాడు.

శ్రీ నంబియార్ లేఖలో పేర్కొన్న డిమాండ్లన్నీ ఇప్పటికే పరిశీలనలో వున్నాయని ఆయన అన్నాడు.

అధికారుల బెదిరింపులు

పనివారి పట్టువల

విజయవాడ జూలై 9

విజయవాడలో రైల్వే ఫైర్మన్ల సమ్మె నేడు కూడా ఉధృతంగా కొనసాగుతున్నది. రైల్వే అధికారులు సమ్మె దాడుల మనోనిబ్బరాన్ని సడలింపజేసేందుకు బెదిరింపులకు దిగుతున్నారు.

అధికారులు, వారి తాబేదారులు, రైల్వే కాంటీన్‌లూ, యితర చోట్లా ఫైర్మన్లు నివసిస్తున్న యిండ్లవద్దకు వెళ్ళి, "రేపటిలోగా మీ మొగవారు విధులకు తిరిగి రాకపోతే ఉద్యోగాలు పూచిపోతాయి. అపార్టులు మీచేతిలో యిండ్లు ఖాళీ చేయిస్తాడు అని ఆదేశాలను బెదిరిస్తున్నారు."

సమ్మెదారుల స్థానంలో పని చేయడానికి కొత్త సిబ్బందిని రిక్రూట్ చేస్తున్నామని కూడా అధికారులు ప్రచారం చేస్తున్నారు. సుమారు మూడువందలమందిని అలా నియమించామని వారు చెబుతున్నారు.

అయితే సమ్మెదారులు గట్టి పట్టుదలతోనే వున్నారు. తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం తుదకంటా పోరాడాలనే స్థిర నిశ్చయం వ్యక్తం చేస్తున్నారు.

వరంగల్‌లో ఫైర్‌మన్ నిరాహార దీక్ష

వరంగల్, జూలై 10

ఫైర్‌మెన్ల డిమాండ్లు అంగీకరించాలని డిమాండ్ చేస్తూ కాజీపేట ఫైర్‌మన్ సుబ్బరాయుడు శ్రీనివాస్ అనే కిష్టయ్య ప్రత్యేకంగా నిర్మించబడిన శిబిరంలోయిక్కడ 43 గంటల నిరాహారదీక్ష జరిపారు.

ఇది రెండవ వత్యాగగానం. మొదట శ్రీ కుమారస్వామి 43 గంటలపాటు నిరాహారదీక్ష చేశారు.

జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి కొండపల్లి గోపాలరావు శ్రీ కాశీనాథు సభ్యుడు కమ్యూనిస్టుకార్యదర్శి, భగవాన్‌దాస్, ముత్తినపల్ సభ్యుడు, మార్క్సిస్టుపార్టీ కమిటీ కార్యదర్శి శ్రీ క్రిష్ణమూర్తి వెళ్ళి ఫైర్‌మన్ల డిమాండ్ల పట్ల సంఘీభావం ప్రకటించారు.

కాజీపేటలో ఫైర్‌మెన్ల సమ్మె శాంతియుతంగా సాగుతున్నది।

ప్రభుత్వ గుర్తింపుకు శ్రీ రత్నకుమార్ అర్జీలను "సంగమం" వద్ద విరమణ చేశారు.

భారత్‌కు రష్యా జలాంతర్గామి: చెన్నాకిసుక

న్యూఢిల్లీ, జూలై 9

సోవియట్ యూనియన్ భారతదేశానికి జలాంతర్గామి విక్రయం విషయం పత్రికలకు వ్యతిరేకంగా జరుగుతున్న పెద్ద ఉట్టిపోగం అని పెకింగ్ రేడియో నిన్న వ్యాఖ్యానించింది. సోవియట్ "రిపోర్టులు" భారతీయ అభివృద్ధి నిరోధక వర్గాలను ప్రధాన వ్యతిరేక సైనిక కూటమిలోనికి సమీకరిస్తాయని తిట్టిపోసింది

చరణ్ సింగ్‌కు నల్లజెండాల ప్రదర్శన

అలహాబాద్, జూలై 9

నేటి సాయంత్రం భారతీయ క్రాంతిదళ్ స్థాపన దినోత్సవ అధ్యక్షుడు ఉత్తర ఎడిక్ మాజీ ముఖ్య మంత్రి శ్రీ చరణ్ సింగ్ రాక సందర్భంగా నల్లజెండాల ప్రదర్శన జరిగింది.

చరణ్‌సింగ్ ప్రభుత్వం ఉద్యోగ వృత్తి రేట్ల, విద్యార్థి వ్యతిరేక విధానాలను చేపట్టినందుకు నిరసనగా ప్రభుత్వోద్యోగుల సంయుక్త మండలి, కొన్ని విద్యార్థి సంఘాలు కలిసి నల్లజెండాల ప్రదర్శన జరిపాయి. స్థానిక పోలీసులు బహిరంగంగా జరుగుతుండగా, యీ ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనలను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జీ చేశారు. చరణ్‌సింగ్‌పైకి ప్రదర్శనలు రాళ్ళు, చెప్పులు విసిరినట్లు పోలీసుల కథనం.

ప్రదర్శనలపై పోలీసులు జరిపిన లాఠీఛార్జీపై న్యాయవిచారణ జరపవలసిందిగా కోరుతూ ఉత్తరప్రదేశ్ రాజ్యకర్మచారీ సంయుక్త సమితి సభ్యుడు శ్రీ యస్. యస్. షుక్లా, అలహాబాద్‌లోని యస్. యస్. పి. ఎస్ కార్యదర్శి స్థానిక కళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ రాజేంద్ర ప్రతాప్‌సింగ్ ప్రకటనలు చేశారు.

45 రోజుల్లో చిన్న బ్రిడ్జి నిర్మాణం

సాగర్ ఇంజనీర్ల విజయం

హైదరాబాద్, జూలై 9

నాగార్జునసాగర్ డాంపక్క పైల్‌వే పైన మనుషులు నడిచేందుకు వీలైన బ్రిడ్జిని 45 రోజుల్లో నిర్మించి, అక్కడి ఇంజనీర్లు ఘనవిజయం సాధించారు. పై బ్రిడ్జి నిర్మాణం చాల కష్టంతోను, ప్రమాదాలతోను కూడుకుని వుంది.

నాగార్జునసాగర్ డాంపైన రాతినిర్మాణం పూర్తి కావడంతో స్పిల్‌వే నిర్మాణం ప్రారంభించబడింది. స్పిల్‌వేకి స్థంభాల నిర్మాణానికి, స్పిల్‌వేకి రెండువైపులా గుండా రాళ్ళను కలుపుకూ వరదల సమయంలోకూడా,పనివారి రాకపోకలకు, సామానులు తీసుకువెళ్ళడానికి వీలుగా ఒక బ్రిడ్జి కట్టవలసి వచ్చింది. అందుకు అనుగుణంగానే 8 అడుగుల వెడల్పు పై బ్రిడ్జి నిర్మించబడింది.

పైబ్రిడ్జి నిర్మించడం వల్ల, డాం కాలువకు మిగిలిన పని అంతా ఒకేసారిగా పూర్తయిపోయింది.

స్పిల్‌వే పైన కట్టబడివున్న 30 అడుగుల బ్రిడ్జి నిర్మాణం 1970 సెప్టెంబరు నాటికి పూర్తి అవుతుంది.

కేంద్ర సుంకాలలో హెచ్చు వాటా

మధ్యప్రదేశ్ డిమాండ్

భోపాల్, జూలై 10

మధ్యప్రదేశ్‌లో రాష్ట్రఆర్థిక పరిస్థితి గడ్డుగానున్నదనీ, కేంద్రపన్నులలో హెచ్చు భాగం తమకు ఇవ్వాలని రాష్ట్ర ఎస్ వి డి ప్రభుత్వం కోరబోతున్నది.

ఈ విధమైన ఒక మెమోరాండాన్ని ఫైనాన్స్ కమిషన్‌కు సమర్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిన్న ఆమోదించింది.

కడపజిల్లా ఉప్పలపాడు బంజరు సమస్య

పేదల భూములను తిరిగి ఇవ్వటానికి తిరస్కృతి

వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి వైఖరికి శాసనసభలో పటుమైన నిరసన

హైదరాబాదు, జూలై 10

కడపజిల్లా, జమ్మలమడుగు తాలూకా సాలివారి ఉప్పలపాడు గ్రామంలో 30 సంవత్సరాలనుండి సాగుచేసుకుంటున్న వ్యవసాయ కార్మికుల భూములను నిత్తనాల క్షేత్రం పేరుతో వారినుండి తీసుకుని, ఆ క్షేత్రానికి స్వస్తిచెప్పినా, ఆ భూములను వారికి తిరిగి యివ్వడానికి ప్రభుత్వం నిరాకరించడంతో నేటి శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయమంత్రి తీవ్ర విమర్శలకు గురయ్యారు.

పై భూములను నిత్తనాల క్షేత్రంగా మిత్రం ప్రభుత్వంవారి వద్దనుండే లాగడ తీసుకుంది. గత సంవత్సరం 1967-68 లోనే ప్రభుత్వం నిత్తనాల క్షేత్రం ప్రతిపాదనను స్వస్తిచెప్పినందని ఇంతకుముందే శ్రీయుతులు పూలసుబ్బయ్య, జి.కె.సుబ్బారావు వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి చెప్పారు అ భూములను త్రైవేటు వ్యక్తులకు తీసివేసి అర్హులకూడా ఆయన చెప్పారు.

పై భూములను లాగడ సాగుచేసిన హరిజన వాసులకు యిచ్చి వివరాలు సరిచేస్తారా అని శ్రీ స్వర్ణ వెంకయ్య ప్రశ్నించగా, వ్యవసాయశాఖ పై భూములను సాగు చేయాలని నిర్ణయించిన దృష్ట్యా, వాటిని యివ్వటానికి తిరిగియిచ్చే ప్రసక్తేలేదని మంత్రి సమాధానం చెప్పాడు. పై భూములు చెరువుగర్భపు భూములనీ, వాటిని నిత్తనాల క్షేత్రానికి ప్రభుత్వం తీసుకోవడమును కొంతమంది ప్రజలు అనవసరంగా వాటిని సాగుచేస్తున్నారనీ మంత్రి అన్నాడు.

హక్కుల సాధనకై ఆర్.టి.సి. కార్మికుల ఆందోళన

యూనియన్ నాయకుల ఉద్బోధ

హైదరాబాద్, జూలై 9

ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్మికుల సభలు జూలై 8 9 తారీఖుల్లో దిల్‌సుఖ్‌నగర్, దారుస్సలాం, కూకట్‌పల్లి బస్ డిపోల్లో జరిగాయి.

నిజామాబాద్ బస్‌డిపో కార్మికుల సభ జూలై 8 వ తారీఖున జరిగింది. ఈ సభలో మాతరంగా ఎన్నుకోబడిన నాయకులకు వారాసాలను వివిధ వత్కరించారు. ఈ సభలో నగర ట్రాన్స్‌పోర్టు కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ఎ. రాముడు మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా జాగు చేస్తున్నందులకు కార్పొరేషన్ అధికారులను విమర్శించారు.

తమనాత శ్రీ రాములు మాట్లాడుతూ ప్రయాణీకుల భద్రత, ఉద్యోగులను భయపెట్టే విషయం, ప్రమోషనులకు సంబంధించిన విషయాలపై చురుకైన చేసిన నిర్ణయాలను వివరించారు.

హక్కులను సాధించుకోవడానికై ఆందోళన చేయడానికి కార్మిక సంఘం నిర్ణయించిందని అన్నారు. ఐ. ఎన్. టి. యు. సి. యస్‌మూర్ సంఘానికి చెందిన నాయకులు యూనియన్‌కు వ్యతిరేకంగా చేస్తూవున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు.

తమనాత ఎ. సి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ పట్టణ ఉపాధ్యక్షులు శ్రీ సి. యస్. ఆనందం ప్రసంగిస్తూ యూనియన్‌కు వ్యతిరేకంగా సజాతీయమైన నాయకులు చేస్తూవున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. యూనియన్‌ను విచ్ఛిన్నం చేయడంలో విజయాన్ని పొందలేరని ఆయన హెచ్చరించారు.

ఇప్పటివరకూ సాధించుకున్న హక్కులను సాధించుకునికై కార్మికులంతా ఐక్యంగా ఆందోళన చేయాలని ఆయన కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.

ఐ. యస్. టి. డి. వర్కర్స్ యూనియన్ వ్యవహారం

యూనియన్‌కు ప్రతిగా విచ్ఛిన్నకుల అర్జీ కొట్టివేత

రాజమండ్రి న్యాయస్థానం తీర్పు

రాజమండ్రి, జూలై 9

ఐ. యస్. టి. డి. కార్మికోద్యమాన్ని వీర్చిన శ్రీ బాలాజీరావు, శిరాంపెట్టి అంజనేయులు (యస్ 8 నుండి). ఆంధ్రప్రదేశ్ ఐ. యస్. టి. డి. వర్కర్స్ యూనియన్ ఆపేసు పేర్కొనుచున్న శ్రీయుతులు తోళ్ళశట్ల సత్యనారాయణ, కె. మల్లయ్యలింగంపై వ్యతిరేకంగా దాఖలు చేసిన యింజెక్షన్ అర్జీని రాజమండ్రి ప్రిన్సిపల్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ నేడు తిరస్కరించారు.

తోళ్ళశట్ల సత్యనారాయణలు యూనియన్ ఆఫీసుబేరర్లుగా తాము ఎన్నికైనట్లు నిర్ధారణ చేయవలసిందిగానూ, వారు ఆ యూనియన్ తరపున వ్యవహరించడానికి వీలులేకుండా వర్కర్సనెడు యింజెక్షన్ వుత్తరువు జారీ చేయవలసిందిగానూ, బాలాజీరావు, అంజనేయులు న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. వీరు ఆంధ్రప్రదేశ్ ఐ. యస్. టి. డి. ఫెడరేషన్ ఆఫ్ వర్కర్స్ అనే పేరిట ఒక పార్టీ సంఘాన్ని రిజిస్టర్ చేసిన సభ్యులు పాత్రలు తిరగినదే).

ఇవ్వటానికి తిరస్కృతి

వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి వైఖరికి శాసనసభలో పటుమైన నిరసన

హైదరాబాదు, జూలై 10

కడపజిల్లా, జమ్మలమడుగు తాలూకా సాలివారి ఉప్పలపాడు గ్రామంలో 30 సంవత్సరాలనుండి సాగుచేసుకుంటున్న వ్యవసాయ కార్మికుల భూములను నిత్తనాల క్షేత్రం పేరుతో వారినుండి తీసుకుని, ఆ క్షేత్రానికి స్వస్తిచెప్పినా, ఆ భూములను వారికి తిరిగి యివ్వడానికి ప్రభుత్వం నిరాకరించడంతో నేటి శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయమంత్రి తీవ్ర విమర్శలకు గురయ్యారు.

పై భూములను నిత్తనాల క్షేత్రంగా మిత్రం ప్రభుత్వంవారి వద్దనుండే లాగడ తీసుకుంది. గత సంవత్సరం 1967-68 లోనే ప్రభుత్వం నిత్తనాల క్షేత్రం ప్రతిపాదనను స్వస్తిచెప్పినందని ఇంతకుముందే శ్రీయుతులు పూలసుబ్బయ్య, జి.కె.సుబ్బారావు వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి చెప్పారు అ భూములను త్రైవేటు వ్యక్తులకు తీసివేసి అర్హులకూడా ఆయన చెప్పారు.

పై భూములను లాగడ సాగుచేసిన హరిజన వాసులకు యిచ్చి వివరాలు సరిచేస్తారా అని శ్రీ స్వర్ణ వెంకయ్య ప్రశ్నించగా, వ్యవసాయశాఖ పై భూములను సాగు చేయాలని నిర్ణయించిన దృష్ట్యా, వాటిని యివ్వటానికి తిరిగియిచ్చే ప్రసక్తేలేదని మంత్రి సమాధానం చెప్పాడు. పై భూములు చెరువుగర్భపు భూములనీ, వాటిని నిత్తనాల క్షేత్రానికి ప్రభుత్వం తీసుకోవడమును కొంతమంది ప్రజలు అనవసరంగా వాటిని సాగుచేస్తున్నారనీ మంత్రి అన్నాడు.

చెరకు సరఫరా

సంవత్సర ఫ్యాక్టరీలకు 85 లక్షల టన్నుల చెరకు చెరకుఉత్పత్తిదారులనుండి సరఫరా చేయాలని తెలియచేస్తూ ఈ ఉత్పత్తి యివ్వబడింది. సంవత్సర ఫ్యాక్టరీలకు తగినంత చెరకు సరఫరా చేయడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వంచే అలాంటి నిర్ణయం చేయబడిందని శ్రీ సి. వి. కె రావు ప్రశ్నకు వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సమాధానం చెబుతూ అన్నాడు.

సెలెక్షన్ గ్రేడ్ బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారాల రద్దు

1967 డిసెంబర్ 6 నుండి 68 సెలెక్షన్ గ్రేడ్‌బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ల పదవులను రద్దు చేసినట్లు, పరిశీలనగా 18553 రూ మినిమిట్లు పంచాయతీరాజ్ మంత్రి శ్రీ కోల రామస్వామి శ్రీ సత్యనారాయణరాజు ప్రశ్నకు సమాధానం చెబుతూ వెల్లడించారు.

శ్రీ అప్పలనాయుడు, రామచంద్రారెడ్డి ప్రశ్నలకు అయిన సమాధానం చెబుతూ కొన్ని ఎంపాయిలను ఒక గ్రూపుగా రూపొందించి గ్రూప్ ఎక్జిక్యూటివ్ అధికారులను నియమించాలన్న ప్రతిపాదన ప్రభుత్వం మరుపు వున్నదని చెప్పారు

47 ఏండ్ల మంగోలియా ప్రగతి

47 ఏండ్లక్రితం చైనా చక్రవర్తులకు వ్యతిరేకంగా తిరుగుబాటుచేసి స్వాతంత్ర్యం సంపాదించుకున్న మంగోలియా. ప్రజా రిపబ్లిక్‌గా అవతరించిన ఆపార పురోభివృద్ధిని సాధించింది నేడు (జూలై 11) మంగోలియా ప్రజా రిపబ్లిక్ 47 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నది. ఈ సందర్భంగా మంగోలియా సాధించిన ప్రగతిని తెలిపే వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం—సం॥

సోవియట్ ప్రజల సహకారంతో మంగోలియా ప్రజలు చైనాపాలకులకు వ్యతిరేకంగా తిరుగుబాటుజరిపి 1921 జూలై 11వ తారీఖున స్వాతంత్ర్యం పొందారు.

స్వాతంత్ర్యం పొందినాటికి మంగోలియన్ ప్రజల్లో అధికసంఖ్యాకులు సంచార జీవితం గడుపుతూవున్నారు. దేశంలో పరిశ్రమలు లేవు. కార్మికవర్గంలేదు ఒక్కఆసు పత్రికూడా లేదు. 40 మంది విద్యార్థులతో కూడిన ఒకే ఒక పాఠశాల వుండేది. ఆనాడు దేశంలో వున్న పోస్టాఫీసుల సంఖ్య 5 మాత్రమే. కాని నేడు మంగోలియా సోషలిస్టు రిపబ్లిక్‌లో వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్య సౌకర్యాలు వెలివిడుస్తూ వున్నాయి.

వైశాల్యం : జనాభా

మంగోలియన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ మధ్య ఆసియాలో సోవియట్ రష్యా, చైనా దేశాల మధ్య వుంది వైశాల్యం 6 15,000 చదరపు మైళ్ళు. జనాభా 10 లక్షలమాత్రమే. రాజధాని పేరు ఉలాన్ బటూర్ (తిలాన్ బటూరా అనగా మంగోలియన్ భాషలో అదుణ యోధుడు అని అర్థం) ఈ నగర జనాభా 2 లక్షలు. జనాభాలో 91 శాతం మంగోలులు. వీరుగాక ఖజక్కులు, ఉయిగుర్లు, చైనీయులు, రష్యనులు (నాలికేక వివుణులు) జాతా మంగోలియాలో నివశిస్తున్నారు. మంగోలియాలో బౌద్ధమతం (లామాయిజం) స్థాపితమై వుంది. దేశం 18 రాష్ట్రాలుగా ఏర్పడివుంది.

చరిత్ర

మంగోలియా ప్రజలకు వేయి సంవత్సరాల సుదీర్ఘమైన చరిత్ర వుంది మంగోలియన్ నాయకుడైన చంగిజ్‌ఖాన్ 1205 లో మంగోలియా, చైనా తదితర ప్రాంతాలను జయించి గొప్ప సామ్రాజ్యాన్ని స్థాపించాడు. అతని వారసులు ఆసియా, యూరప్ ఖండాల్లో విస్తారమైన భూభాగాలను జయించారు. చైనాలో మంచూ రాజులు జలవిడి 1635 లో ఇన్నర్ (దక్షిణ) మంగోలియాను. 1689 లో ఔటర్ మంగోలియా (మంగోలియా ప్రజాస్వామిక రిపబ్లిక్ ప్రాంతం) ను జయించారు.

1920 లో ఔటర్ మంగోలియాలో సోషలిస్టు, అభ్యుదయకర శక్తులు కలసి మంగోలియన్ పీపుల్స్ పార్టీని నిర్మించారు. (1924 లో ఈ పార్టీ పేరు మంగోలియన్ పీపుల్స్ రివల్యూషనరీపార్టీగా మార్పబడింది. ఇదే మంగోలియన్ కమ్యూనిస్టు పార్టీ. పేరు 1921 లో సోవియట్ సైనికుల సహకారంతో చైనా పాలకులను వ్యతిరేకంగా పాయుధ పోరాటం జరిపి మంగోలియన్ రిపబ్లిక్‌ను స్థాపించారు. ఇన్నర్ మంగోలియా చైనాదేశంలో భాగంగా వుంది.

1924 లో మంగోలియన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ ఏర్పడింది. నేడు దేశం ప్రపంచంలో 83 దేశాలతో (భారత దేశంతోసహా) దౌత్యసంబంధాలు కలిగివుంది 1965 మహిళా హక్కులకు సంబంధించిన బహుళ రాజ్యసమితిగోష్ఠి ఉలాన్ బటార్‌లో జరుగబడింది.

మంగోలియా ప్రజాస్వామిక రిపబ్లిక్‌లో మూడు సంవత్సరాల కొకమారు ఎన్నికలు జరుగుతుంటాయి. 1951 లో జరిగిన ఎన్నికల్లో 10 9% ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించారు.

వ్యవసాయం

మంగోలియా వైశాల్యంలో పెద్దదైనప్పటికీ దేశంలో అధికభాగం గోబీ ఎడారి వ్యాపించి వుండటంవల్ల, వ్యవసాయానికి పనికివచ్చే భూమి చాలా తక్కువగా వుంది. 1920-30 మధ్య సాగులో వున్న భూమి 25 మంది 50 వేల ఎకరాలు మాత్రము 1957 లో సాగులోవున్న భూమి 2 07,354 ఎకరాలు మాత్రమే.

1925-40 మధ్య వ్యక్తిగత వ్యవసాయ క్షేత్రాలు అధిక భాగం రద్దుచేయబడ్డాయి వాని స్థానంలో సమిష్టివ్యవసాయ క్షేత్రాలు ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు తలెత్తాయి. నేడు మంగోలియా రెండు వ్యవసాయ రంగంలో అత్యాధునికమైన పద్ధతులను అవలంబిస్తూ వున్నారు. విత్తు గోధుమ, ఓట్లు బంగాళదుంపలను అధికంగా పండిస్తూ వున్నారు

పశుపోషణ

మంగోలియా ప్రధానవృత్తి పశుపోషణ పరిశ్రమలు, విదేశీ వ్యాపారంజాతా పశుపోషణపై ఆధారపడివున్నాయి. గొర్రెలు, మేకలు, ఆడల బర్రెలు, ఎండలు, గుర్రాలు ఒంటెలు విరివిగా పెంచబడుతున్నాయి మంగోలియాలో వీటి సంఖ్య 24 కోట్లవరకూ వుంది. అంటే ఒక్కొక్క మంగోలియా పౌరునికి సగటు 25 పశువులు వున్నాయన్నమాట ఈ నిష్పత్తి ఎక్కువ ప్రపంచంలో ఏదేశంలోనూలేదు.

1960 నాటి ఎగుమతుల్లో వున్ని 44% పశువులు 34% వెన్నుపూసం 8% తోలు 6 % ఉన్నాయి.

మంగోలియా విదేశీ వ్యాపారంలో అధిక భాగం సోవియట్ దేశంతో జరుగుతూ వుంది. 1960 నాటి విదేశీవ్యాపారంలో 75% సోవియట్‌తోను 8% జెకోస్లావేకియాతోను, 5% చైనాతోను జరిగింది

పరిశ్రమలు

తోలు వెన్న మాంసం, తోళ్ళపనిముట్టు దిండిన పరిశ్రమలే మంగోలియాలోని ప్రధాన పరిశ్రమలు. ఇప్పుడు బూట్లు తయారుచేయు పరిశ్రమలు, రబ్బరు ఉత్పత్తి, గనుల పరిశ్రమలు కూడా అభివృద్ధిచెందుతున్నాయి. 1934 నుండి సోవియట్ సహకారంతో మంగోలియాలో పరిశ్రమలు అభివృద్ధిచెందు తూవున్నాయి మంగోలియాలో 21 మాగజైనులు 11 వార్తా పత్రికలు అచ్చు అవుతున్నాయి

1941 లో మంగోలియన్ భాషను సైరిలిక్ లిపి (గ్రీకు రష్యన్ భాషలు ఉపయోగించే లిపి) ఏర్పరచబడింది. అయినప్పటికీ మంగోలియన్ భాషపైనుండి క్రింపికి వ్రాయబడుతూవుంది.

మంగోలియా దేశంలో స్త్రీలుకూడా వివిధ రంగాల్లో పురోగమిస్తూ వున్నారు. నేడు పరిశ్రమల్లో పనిచేస్తూ వున్న వారిలో 48.5 శాతం స్త్రీలే

గత 10 సంవత్సరాల నుండి చైనాలోని మాదిరి మంగోలియా కూడా పరిశ్రమలు నిర్మించుకుంటూ మంగోలియన్ కమ్యూనిస్టుపార్టీకాయు మరియు సోవియట్ యూనియన్‌తోను, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోను పనిచేస్తూ వున్నది.

మంగోలియా పీపుల్స్ రెవల్యూషనరీ పార్టీ ఎదాను కార్యదర్శిగాను, ఆపిక ప్రధానిగాను పెదెన్‌బాల్ వున్నారు

ఇది 19218 పూర్వం పంచార తెగల దేశంగా వున్న మంగోలియా దేశంలో సోషలిస్టు సామాజిక వ్యవస్థ తెచ్చిన అపూర్వమైన అభివృద్ధి

విద్యారంగం

ఆర్థిక రంగంతో పాటు సాంస్కృతిక రంగంలో కూడా సోషలిస్టు మంగోలియా శరవేగంతో అభివృద్ధి జెందుతూ వుంది. సర్వ కళలూ విద్య, సారస్వతం అంతంలో వెల్లివిడుస్తూ వున్నాయి. 1921 లో మంగోలియాలో ఒకే ఒక పాఠశాల వుంది. కాని, నేడు మంగోలియా పాఠశాలల్లో రెండులక్షల మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తూ వున్నారు 1951 నాటికి ఆ దేశంలో నిరక్షరాస్యత నిర్మూలించ బడింది.

సాహిత్యం

మంగోలియా దేశంలో 1912 లో అచ్చు యంత్రాలను దిండింది మంగోలియన్ భాషలోకి మార్పు. ఎంగిల్స్, లెనిన్ గ్రంథాలు షేక్స్‌పియర్, పుష్కిన్, టాల్‌స్టాయ్ మొదలు ప్రపంచ విఖ్యాత రచయితల గ్రంథాలు అనువదించ బడ్డాయి. నేడు మంగోలియా భాషలో 21 మాగజైనులు 11 వార్తా పత్రికలు అచ్చు అవుతున్నాయి

1941 లో మంగోలియన్ భాషను సైరిలిక్ లిపి (గ్రీకు రష్యన్ భాషలు ఉపయోగించే లిపి) ఏర్పరచబడింది. అయినప్పటికీ మంగోలియన్ భాషపైనుండి క్రింపికి వ్రాయబడుతూవుంది.

మంగోలియా దేశంలో స్త్రీలుకూడా వివిధ రంగాల్లో పురోగమిస్తూ వున్నారు. నేడు పరిశ్రమల్లో పనిచేస్తూ వున్న వారిలో 48.5 శాతం స్త్రీలే

గత 10 సంవత్సరాల నుండి చైనాలోని మాదిరి మంగోలియా కూడా పరిశ్రమలు నిర్మించుకుంటూ మంగోలియన్ కమ్యూనిస్టుపార్టీకాయు మరియు సోవియట్ యూనియన్‌తోను, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోను పనిచేస్తూ వున్నది.

ఇది 19218 పూర్వం సంచార తెగల దేశంగా వున్న మంగోలియా దేశంలో సోషలిస్టు సామాజిక వ్యవస్థ తెచ్చిన అపూర్వమైన అభివృద్ధి

ఖేసాన్ పైవియత్నాంగ్ పతాకా విప్పురణ

హానోయ్ జూలై 9

దక్షిణ వియత్నాంలో గత నెలలో 55,750 మంది శత్రు సైనికులు మరణించటమో, గాయపడటమో, లేక పట్టుబడటమో జరిగిందని జాతీయ విముక్తి దళం వార్తాసంస్థ నేడిక్కడ ప్రకటించింది ఖేసాన్‌లో వీత్కాంగ్ వీరులు తమ పతాకాన్ని ప్రతిష్ఠాపించారు.

మరణించిన వారిలో 16,406 మంది అమెరికనుగాని, లేకవారికి చెందినవారుగాని ఉన్నారని ఆవార్తా సంస్థ తెలిపింది.

ఈ సంవత్సరం ప్రారంభం నుండి మొత్తం 3 లక్షల 50 వేల 750 మంది శత్రు సైన్యం నష్టపరచబడిందని వారిలో 1 లక్ష 20 వేల మంది అమెరికా వారో, లేక వారి తొత్తులో ఉన్నారని వియత్నాం విముక్తి పోరాటసమితి తెలియ చర్చింది

జూన్ నెలలో అమెరికా దక్షిణ వియత్నాం కిందట్టు ప్రభుత్వాలకు చెందిన 275 విమానాలు, హెలికాప్టర్లు 750, వాహనాలు సాయుధ నౌకలు, 30 ఫీల్డ్ తుపాకులు 61 టోన్లు 30 ఇంధన మందుగుండుసామగ్రి గిడ్డంగులు 20 సంతెనలు 50 సైనిక స్థావరాలు నాశనం గావింపబడ్డాయని వార్తాసంస్థ తెలిపింది

ఉత్తరవియత్నాం వార్తాపత్రిక ఈ విజయాలపై వ్యాఖ్యానిస్తూ జూన్ నెలలో పట్టణాలలో ఏకైక ఉద్యమంగా గెరిల్లాదాడులను ప్రతిపాదించుకొన్నారని, ఈఉద్యమ పోరాటాలు అదేయంగా భవిష్యత్తులో మరింత విస్తృతమయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.

ఖేసాన్ పై వియత్నాంగ్ పతాకం

హానోయ్ జూలై 9

ఖేసాన్ పూర్తిగా జాతీయ విముక్తి సైన్యాల అధీనంక్రింద ఉన్నదని ఖేసాన్‌లో తమ పతాకం ప్రతిష్ఠించబడిందని హానోయ్‌లో ఒక పత్రికాగోష్ఠిలో జాతీయ విముక్తి పోరాటదళం ప్రతినిధి ఎన్‌గుయెన్ వాన్‌టాన్ నేడు చెప్పారు.

ఖేసాన్ సమరాంగణంలో జనవరి 21 నుండి నేటివరకూ ఇప్పటికి 17 వేల మంది శత్రు సైన్యం తుడిచిపెట్టబడినారని ఇక్కడ పడుచలయిన ఒక ప్రత్యేక సమాచారంలో పేర్కొనబడింది.

వీరిలో 13 వేలమంది అమెరికన్‌లు ఎందలాది కీలుబొమ్మ ప్రభుత్వ సైనికులు కైదీలుగా చిక్కారని ఆ వార్త తెలిపింది.

ఖేసాన్‌నుండి సైనికులు ఉపసంహరించబడ్డారన్న అమెరికా ప్రకటన ఒక పద్ధతి అని ఉత్తర వియత్నాం వార్తాసంస్థ నేడు తెలిపింది.

ఖేసాన్‌లో వియత్నాంగ్ విజయాలు

సింగపూర్, జూలై 9

ఖేసాన్ ప్రాంతం మధ్య భాగంవరకు వియత్నాంగ్ దళాలు ఆక్రమణలో ఉన్నాయని అక్కడి విమాన స్థావరం పరిసరాలకు ప్రాంతాలలో వియత్నాంగ్ పతాకం ఎగురవేయబడిందని వియత్నాం జాతీయ విముక్తి దళాలకు చెందిన రేడియో ప్రకటించింది. ఈ విషయాన్ని హానోయ్ రేడియో తెలిపింది.

ఖేసాన్‌కు గుండె వంటి కానోన్ ప్రాంతాన్ని పూర్తిగా సైనికులు పరిపాలిస్తున్నారు. అక్కడ జాతీయవిముక్తి సంఘటన సైన్యాల పతాకం ఎగురుతున్నది అని జాతీయవిముక్తి రేడియో తెలిపింది

వైగాన్ పై వియత్నాంగ్ విజృంభణ

వైగాన్ జూలై 9

వైగాన్‌నమీపంలో వియత్నాంగ్ పోర్టు దాడిమూలంగా అక్కడ ఒక నూనె కంపెనీ సంస్థ నిల్వల గిడ్డంగికి తీవ్ర నష్టం వాటిల్లింది.

వైగాన్‌కు 6 మైళ్ళ దూరంలోవున్న ఈ ప్రాంతంలో మూడు పెట్రోలు నిల్వల టాంకులు, ఒక విద్యుత్ స్థావరం తదితరాలు దగ్ధమైనాయి.

అమెరికా సలహాదారు వధ

వీత్కాంగ్‌పై ఒక సీనియర్ అమెరికా సలహాదారునికి మరణశిక్ష విధించి అతడిని తరిమారని ఒక వైగాన్ సైనిక ప్రతినిధి విన్నవించారు.

తలగుండా ఒక తుపాకి గుండు దూసుకపోయిన ఆ వ్యక్తి దేహం అనంతరం కనుగొనబడిందని ఆ ప్రతినిధి చెప్పారు

ఆ వ్యక్తి పేరు, ఉద్యోగస్థాయి తెలియజేయలేదు కాగా అతడు ఒక మేజర్‌గాని లేక అంతకంటె ఉన్నతపదవి నలంకరించిన వాడుగాని అయివుండాడని భావించబడుతున్నది.

బర్వాన్ జిల్లాలో కృంగుతున్న భూమి

అనేక కుటుంబాల తరలింపు

కలకత్తా, జూలై 10

బర్వాన్ జిల్లా కుల్టి బ్లాక్ పాంతంలో యింకా భూమి క్రుంగవచ్చునని ఆందోళన వ్యక్తంచేయబడుతున్నది.

నిన్న యిక్కడ భూమి క్రుంగిపోయిన విషయం వారికు లెరిగినదే. గత 24 గంటలుగా భారీవర్షాలు మూలంగా యీ సంఘటన జరిగింది.

బరక్‌పూర్ పోలీసు కేంద్రంవద్ద 6 కిలోమీటర్లలో వుంటున్నారు.

కుటుంబాలు రక్షిత ప్రాంతానికి తరలిపోయాయని అనన్‌సోల్‌వద్ద పోలీసులు చెప్పారు

గత 8 సంవత్సరాలలో యిలా భూమి అణగిపోవడం 7 వ సారి దీనిపై గనుల అధికారులు యేలాటి వ్యాఖ్యానం చేయలేదు.

తెంమునజార్‌లో యింతవరకు 5000 మంది ఖాళీ చేశారు. ఇక్కడే గత శనివారం 11 గంటలకు ఆ భూమి క్రుంగడం ప్రారంభించింది. ఈ కుటుంబాలవారు

Kurian

ఆంధ్ర విశ్వ విద్యాలయం

యమ్. ఎ. డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూలై 9

1963 మే లో జరిగిన పరీక్షలో కృతార్థులైనవారి నెంబర్లు ఈ దిగువ యివ్వబడ్డాయి:

ఎమ్. ఎ. డిగ్రీ పరీక్ష

ఫిలాసఫీ [ప్రీవియస్]

220 21 22 24 25 26 29 30 31 34 35 238 నెంబరు వరకు తర్వాత ప్రకటిస్తాము.

ఫైనల్

ప్రథమ శ్రేణి: లేదు.

ద్వితీయ శ్రేణి: 1005 07 08 10 11

తృతీయ శ్రేణి: 1003 13

1008 నెంబరు వరకు తర్వాత ప్రకటిస్తాము.

ఫ్రెంచి XI

హిందీభాష, లిటరేచర్

(ప్రీవియస్): 867 68 69 70 71 72 73 74 75 76 78 79 80 83 84 85

ఫైనల్

ప్రథమ శ్రేణి: 1435 37 39 40 41 43 45 49 47 61 63 65 69 71

ద్వితీయ శ్రేణి: 1434 33 38 42 44 46 47 51 52 53 54 55 56 58 59 60 64 66 67 69 70 72 73 74

1457 నెంబరు వరకు తర్వాత ప్రకటిస్తాము.

పి. జి. డిప్లమా ఇన్ కోఆపరేషన్ అండ్ రూరల్ స్టడీస్

ప్రథమ శ్రేణి లేదు.

ద్వితీయ శ్రేణి: 1564 65 67 68 69 72.

తృతీయ శ్రేణి: 1571.

యమ్. ఎస్‌సి. డిగ్రీ (న్యూక్లియర్ ఫిజిక్స్)

ఫీనల్: 194 96 98 200 01 02 03 05 06 07 08 09 10 12 15 18 19 21 23 28

213 225 నెంబర్ వరకు తర్వాత త్వరలో ప్రకటిస్తాము.

శ్రీ ఎస్ ఎస్. స్వామినాథన్
జనరల్ మేనేజర్
దక్షిణ మధ్య రైల్వే

జూలై 6-7.1963 తేదీన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరుగా పదవీ స్వీకారం చేసిన శ్రీ ఎస్. ఎస్. స్వామినాథన్ వారి క్రొత్త పదవిని రైల్వేలో వారి 31 సంవత్సరాల అనుభవంతో స్వీకరించారు. డిసెంబర్ 12 1913 సం. లో జన్మించారు.

శ్రీ స్వామినాథన్ ఆగస్టు 1952 సం. లో జూనియర్ పరిపాలనా గ్రేడ్ కి ప్రమోషన్ లభించింది తూర్పు ఆగ్నేయ రైల్వేలపై వారు పనిచేశారు.

శ్రీ స్వామినాథన్ 1960 లో డీప్ అసెస్‌మెంట్ రేటింగ్ పొందారు. ప్రొమోషను లభించింది. అదే సమయంలో వారు పశ్చిమ ఆగ్నేయ రైల్వేలపై పనిచేశారు. తర్వాత వారు రైల్వేబోర్డుకు డైరెక్టరు, సేవీగా పనిచేశారు అనంతరంవారు ట్రాన్స్‌పోర్టేషను డైరెక్టరుగా పదవీ స్వీకారం చేశారు బక్కపాత్రాల సాంకేతిక సహాయ సంస్థ క్రింద శ్రీ స్వామినాథన్ 1953 సంవత్సరంలో కెనేడియన్ జాతీయ రైల్వేలకు కెనేడియన్ పసిఫిక్ రైల్వేలకు నాలుగు నెలల అధ్యయన పర్యటనకు పంపబడ్డారు. వీరికి మార్చి 1967 సంవత్సరంలో ఉత్తర తూర్పు సరిహద్దు రైల్వే జనరల్ మేనేజరుగా ప్రొమోషను లభించింది. వీరు దక్షిణ మధ్య రైల్వేకు బదిలీ అయ్యేవరకు అదే పదవిలోవున్నారు. అమెరికాలోని రైల్వేలను పరిశీలించడం పర్యటించిన నలుగురు రైల్వే యక్ష జనరల్ మేనేజరులలో శ్రీ స్వామినాథన్ ఒకరు. వారు సంయుక్త రాష్ట్రాలను జూన్, జూలై, 1967 సంవత్సరంలో పూర్తిగా పర్యటించారు.

జాతీయ సమైక్యత కృషికి ప్రత్యేక సంస్థ

రచయితలు, మేధావులచే బొంబాయిలో స్థాపన

బొంబాయి, జూలై 9

జాతీయ చైతన్యాన్ని, సమైక్యతాభావాన్ని పెంపొందించేందుకు బొంబాయి ప్రధాన కార్యాలయంగా "వివేక భారతి" అనే ఒక మేధావుల రచయితల సంస్థ నెలకొల్పబడింది

భారతదేశంలోని వివిధ భాషా, ప్రాంతీయ శక్తులకు ప్రాతినిధ్యం వహించే శిక్షితులయిన చెందిన వ్యక్తులు దేశిక వివేకభారతిలో చేరింది.

మరాఠీ, గుజరాతీ, హిందీ ఉర్దూ సింధీ భాషలకు చెందిన కొంతమంది ప్రముఖులు వివేక భారతి స్థాపనకు ప్రాతమిక కృషి జరిపారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ మహాపుత్రుడు, గుజరాత్, గోవా ప్రదేశాలకు చెందిన రచయితలు, మేధావుల సహకారంతో యీ సంవత్సరాంతంలో ఏర్పాటు చేయాలని వివేక భారతి నిర్ణయించినట్లు సుప్రసిద్ధ గుజరాతీ రచయిత శ్రీ ఉమాశంకర్ జోషీ ఎతికలవారికి చెప్పారు. వివేక సమాజపరి వివేకభారతి లక్ష్యసాధనకు సృజనాత్మకమైన కార్యక్రమాన్ని రూపొందిస్తుందని అన్నారు.

వివేక భారతిలో చేరేవారికి నిర్బంధ రుసుములేవీ విధించరాదని కూడా లేదు వారు వారి రాజకీయ, సాంస్కృతిక, ప్రాంతీయ అభిప్రాయాలు ఏవైనప్పటికీ అందరికీ స్వాగతం పలుకుతారు.

మహబూబ్ నగర్ కార్మికుల కోర్కెలు

మహబూబ్‌నగర్ జూలై 9

మహబూబ్‌నగర్ మోటారు వర్కర్సు సంఘ నగర సమావేశం జూలై 7వ జరిగింది ఈ సమావేశంలో ఈ క్రింది కోర్కెలపై తీర్మానం. అధికారుల అభిప్రాయాలను జూలై 28 నాటికి యూనియన్ అధ్యక్షుడు తెలియచేయవలసి సమావేశం కోరింది

1. ప్రతిమోటారు వర్కరికి ఇద్దరు దుస్తులు వుండాలి. 2. డెత్ గ్రేడ్ నెలకీతం 110 రూపాయలు. రోజువేతనం 4 రూపాయలు వుండాలి. 3. కండక్టర్ నెలకిస్తం 80 రూపాయలు రోజు వేతనం 3 రూపాయలు వుండాలి. 4. క్లీనర్ నెలకీతం 50 రోజు వేతనం 3 వుండాలి

వెనుకబడిన తరగతుల జాబితా తయారు చేసే కమిషన్‌లో తమ సంఘానికి ప్రాతినిధ్యం యివ్వాలని ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘ కార్యవర్గం కోరింది

జనగామ తాలూకాలో అనావృష్టి

జనగామ, జూలై 10

వరంగల్‌జిల్లా జనగామ తాలూకాలో ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో వర్షాలు పడకపోవడం వలన పెట్టుబడులు పెట్టి రైతులు ఆరుతులో వేయుటకు వీలు కాలేదు.

జూన్ ఆఖరువారంలో చెప్పుకు తగిన వర్షాలు పడుటవల్ల విత్తనాలు వేశారు. కాని, మొలకెత్తే దశ్యకంలేదు మరలా విత్తనాలు వేయవలసిన పరిస్థితి కలిగితే ఎలాగా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక, చెరువులు, కుంటలలోకి నీరు యింత వరకు చేరకపోవడం వలన పోయిన పంటకు నీరు పారే పరిస్థితి లేదు. ఆయిల్ యింజన్లు వున్న రైతులు మాత్రం నాట్లు వేశారు. మోటారుతో నీరు తోడి పొలానికి పట్టి వర్షానికి ఎదురు చూస్తున్నారు. సరైన తరుణంలో విత్తనములు వరి నాటుట జరగక పంటవల్ల రైతులు నష్టపడుతున్నారు వరి నారుతో కృంగిపోతున్నారు. కాపున మెట్టపని రైతాంగ పొలం పరిస్థితులను తగుపర్యవేక్షణ చేయడం లేదని తాలూకా రైతుసంఘ కార్యదర్శి కోరుతున్నారు.

అందరికీ కడుపుబ్బనవ్వించే చమత్కారపూర్వకమైన బ్రహ్మచారి చూశారా?

మీరివంపులు మిసమిసలు

జులై 19 నవిడుదలకానున్న శ్రీలక్ష్మీ పిక్చర్స్ వారి పరువాలు పట్టింపులు
నిర్మాణంలో

ఈనాటి మధ్యతరగతి కుటుంబాల్లో వుండే సమస్యలను ఎలా పరిష్కరించాలో- వివరించి చెప్పే వినూత్న చిత్రం! శ్రేయోభిలాషి ప్రొడక్షన్స్ వారి

మనసంసారం
మీ సంసారంలో వచ్చి చూడండి!

నిర్మాత: C.S.రావు B.A(Hons) దర్శకత్వం: K.L.నహాటా నిర్మాతలు: K.S.సోండప్పన్ ఈ సంస్థలో తయారైన చిత్రం

అసలైన తరుణం ఇదే సిసలైన ఎరువు ఇదే

ట్రాంబే వారి
సుఫల
(20:20:0)
అమోనియం నైట్రేట్ ఫాస్ఫేట్

మీ పొలాలకు మంచి ఎరువు సుఫల. శక్తివంతమైన నైట్రోజన్ ఫాస్ఫేట్ ఇందులో ఉంది. సుఫల పైరుకి సంపూర్ణ ఆహారం. అన్ని భూములకు పైరులకు చక్కని ఫలితాన్ని ఇస్తుంది. చిన్నచిన్న మాత్రలుగా తయారు కాబడినందున ఇది తేలికగా సమంగా కలిపిపోతుంది. వాడకంలో కాని రవాణాలో కాని ఏమీ నష్టం జరగదు. తేమ పోకకుండా లోపల పోలిథీన్ వున్న సంచుల్లో మీకు చేరుతుంది.

సుఫల ఇచ్చే ప్రయోజనాలు

20 శాతం నైట్రోజన్
ఇందులో 48 శాతం వరకూ నైట్రేట్ రూపంలో మొక్క త్వరగా ఎదుగడానికి తోడ్పడుతుంది. మిగిలినదంతా అమోనియా రూపంలో దీర్ఘకాలిక వృద్ధి నిస్తుంది.

20 శాతం ఫాస్ఫేట్
ఇందులో 30 శాతంవరకూ ఫాస్ఫేట్ నీటిలో కరిగి వెంటనే మొక్క ఏపుగా పెరగడానికి తోడ్పడుతుంది. మిగతా సిట్రేట్ ద్రావణీయరూపంలో సదా పెరగడానికి ఫలితం వచ్చేవరకు తోడ్పడుతుంది. మొత్తం 100 శాతం ఫాస్ఫేట్ ద్రావణీయరూపంలో లభిస్తుంది.

అనుబంధ మైక్రో పోషక పదార్థాలు
మెగ్నీషియం ఆక్సైడ్ దాదాపు 1.75 శాతం
కాల్షియం ఆక్సైడ్ దాదాపు 14 శాతం
గంధకం SO_3 - 1 శాతం పైగా
...సుఫలని వాడండి, అద్భుత ప్రయోజనాల్ని పొందండి!

సుఫలా

ఉచిత సూచనలకు, వ్యవసాయ విషయాల సలహాలకు ప్రాంతీయ ఆఫీసు
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ట్రాంబే యూనిట్
6-10-173 పరేడ్ గ్రౌండ్ రోడ్డు, హైదరాబాదు.

విశాలాంధ్ర విద్యాసమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కొడ్రగడ్డ రాజగోపాలరావు, ప్రజాశక్తి సంపాదకులు: వేమూరపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర తత్వ ప్రెస్, ఏలూరు. విజయవాడ-4